మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 348 | కర్నూలు | ఆదివారం జనవరి 18 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరచిపోవద్దు: సీఎం చంద్రబాబు



కాకినాడ జిల్లా, జనవరి 17: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శనివారం కాకినాడలో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమోనియా పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంధన రంగంలో ఇదో చారిత్రక మైలురాయిగా నిలవనుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారు చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రపంచం మొత్తం కాకినాడ వైపు చూస్తుందని తెలిపారు. మన సంస్కృతిని కాపాడుకుంటూ టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరచిపోవద్దని చెప్పారు. ఆనాడు నాగార్జున ఫెర్టిలైజర్స్ ఏర్పాటులో దివంగత ఎన్టీఆర్ ఎంతో చొరవ చూపారని.. గ్రీన్ అమ్మోనియా భవిష్యత్‌లో పెను మార్పునకు నాంది పలుకుతుందని తెలిపారు.ఇక్కడి నుండి ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, జపాన్, సింగపూర్ వంటి దేశాలకు ఎగుమతి చేయనున్నారని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తద్వారా భారత్ ఒక గొప్ప ఇంధన ఎగుమతిదారుగా ఎదుగుతుందన్నారు. బొగ్గు వినియోగంతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందుల వినియోగం బాగా తగ్గించాలని, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నట్లు గుర్తు చేశారు. 2014లో తమ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికిందని.. సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్‌లో 20 పోర్టులు వస్తున్నాయని చెప్పారు. 2027 జూన్ నాటికి మొదటి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ ఒక రకంగా చెప్పాలంటే ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ.. మన రాష్ట్రానికి వరం వంటివని చెప్పారు. ఏపీలో పరిశ్రమలు పెట్టుకోవడానికి అనుకూలమైన ప్రాంతాలు ఎన్నో ఉన్నాయని.. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రగా తయారవుతుందని తెలిపారు. ఈ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,600 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తొలి వందే భారత్ స్లీపర్ రైలుకు జెండా ఊపిన ప్రధాని మోదీ



మాల్దా: దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నాడు ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దా టౌన్ రైల్వే స్టేషన్ నుంచి హౌరా-గువాహటి(కామాఖ్య) మధ్య రాకపోకలు సాగించే స్లీపర్ రైలుకు పచ్చజెండా ఊపారు. గువాహటి(కామాఖ్య)-హౌరా మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ రైలునూ వర్చువల్‌గా జెండా ఊపి ఆయన ప్రారంభించారు.పశ్చిమ బెంగాల్, అస్సాంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పలు రైళ్లు, రోడ్డు ప్రాజెక్టులను.. ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. మాల్దాలో జరుగనున్న బహిరంగ సభలో రూ.3,250 కోట్ల విలువ చేసే రైల్, రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించనున్నారు.కాగా.. మోడ్రన్ ఇండియాలో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫీచర్లతో వందే భారత్ స్లీపర్ రైలును డిజైన్ చేశారు. మేక్ఇన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా భారత్‌లోనే వీటి డిజైన్, తయారీ చేపడుతున్నారు. 16 బోగీలు, 823 మంది ప్రయాణికులతో సుమారు 180 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. ఇందులో అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. వేగం, సురక్షితం, మరిన్ని సదుపాయాలతో సుదూర ప్రయాణాలను సాగించనుంది. ఈ రైలుతో హౌరా-గువాహటి(కామాఖ్య) మార్గంలో సుమారు 2.5 గంటల ప్రయాణ సమయం తగ్గుతుంది. కాగా.. జనవరి 18న హుగ్లీ జిల్లాలోని సింగూరు వద్ద రూ.830 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను మోదీ ప్రారంభిస్తారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేస్తారు.

## తృణమూల్‌ను సాగనంపేందుకు సమయం వచ్చింది: ప్రధాని మోదీ



మాల్దా: బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్ధంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ.బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు.కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షీదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్ధిదారులకు చేరలేదని కాగ్ నివేదికలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు.

## బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం: డిప్యూటీ సీఎం పవన్

కాకినాడ, జనవరి18: బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడారు.'అనేక కష్టనష్టాలను తట్టుకుని ఏఎం గ్రీన్ కంపెనీపెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా ముఖ్యమైనవి. ఈ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాము' అని పవన్ అన్నారు.'కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో అనేక ప్రాజెక్టులు వస్తున్నాయి. ఏఎం గ్రీన్ కంపెనీ రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలను వేధించారు. పార్టీలు మారవచ్చు. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం' అని



డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్‌ను ఏఎం గ్రీన్ సంస్థ కాకినాడలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. రూ.13వేల కోట్లతో 495 ఎకరాల్లో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. ఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అలాగే.. ఏఎం గ్రీన్ సంస్థ ఏటా 1,950 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్‌ను ఉత్పత్తి చేయనుంది. జర్మనీ, జపాన్, సింగపూర్‌కు గ్రీన్ అమ్మోనియాను ఎగుమతి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,600 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది: మంత్రి పార్థసారథి

అమరావతి, జనవరి 17: రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని.. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు.అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి - బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో



ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని మంత్రి వ్యాఖ్యానించారు.ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు.. ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.పీపీపీ విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

### మావో కీలక నేత పాపారావు టార్గెట్‌గా..



ఛత్తీస్‌గఢ్, జనవరి 17: ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య శనివారం ఎదురుకాల్పులు జరిగాయి. మావోయిస్ట్ కీలక నేత పాపారావు టార్గెట్‌గా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలంలో రెండు ఏకే-47 ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం.. ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి.కాగా.. ఈ ఏడాది మొదట్లోనే పలు ఎన్‌కౌంటర్లు, మావోయిస్టుల లొంగుబాట్లు జరిగాయి. జనవరి 3న సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో ఆరుగురు మహిళలు ఉన్నారు. సుక్మాలో 12 మంది, బీజాపూర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. వీరిలో కొంటా ఏరియా కమిటీ ఇన్‌ఛార్జ్ వెట్టి మంగడు వంటి కీలక నాయకులు ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాల్లో ఏకే-47, ఇన్‌సాస్, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్ వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు.. జనవరి 15న బీజాపూర్ జిల్లాలో 52 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై మొత్తం రూ.1.41 కోట్ల రివార్డు ఉంది. అలాగే.. జనవరి 14న సుక్మాలో 29 మంది, జనవరి 8న దంతేవాడాలో 63 మంది, జనవరి 7న సుక్మాలో 26 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు.

# సంపాదకీయం

## ముందుకు సాగని వాణిజ్య చర్చలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడం వల్లనే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి హ్వావార్డ్ లుట్నిక్ పేర్కొనడం ఆసక్తి కలిగించింది. . రెండు దేశాలు సిద్ధమైన వెంటనే ఒప్పందాన్ని ప్రకటిస్తామని చెప్పారు. చర్చలకు గడువు అనేది చెప్పలేమని స్పష్టం చేశారు. ఇరు దేశాల చర్చా బృందాలు పెండింగ్‌లో ఉన్న దాదాపు అన్ని అంశాలపై వర్చువల్‌గా చర్చలు కొనసాగిస్తున్నాయని అగర్వాల్ చెప్పారు. ఒప్పందం చాలా దగ్గరలోనే ఉందని, అయితే ఇరు పక్షాలు సిద్ధమైనప్పుడే, సరైన సమయమని భావించినప్పుడే సరైన ప్రకటన వస్తుందని ఆయన మీడియాతో చెప్పారు.గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాల మధ్య పలుమార్లు వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిగాయి. కొన్ని విషయాల్లో అంగీకారం కుదరకపోవడంతో ఒప్పందం సాధ్యపడలేదు.చివరిసారిగా డిసెంబర్ 11న భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ చర్చలు తుది దశకు వచ్చాయని, త్వరలోనే ఒప్పందం జరుగుతుందని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ ఆనాడు ప్రకటించారు. అయితే ట్రంప్‌తో మోదీ ఫోన్‌లో మాట్లాడనందునే ట్రేడ్ డీల్ జరగడం లేదని లుట్నిక్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం. ఇదే విషయాన్ని భారత విదేశాంగశాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.గతేడాది నుంచి వివిధ అంశాలకు సంబంధించి మోదీ, ట్రంప్ ఇప్పటివరకు 8 సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్నారు. ట్రంప్ మాట్లాడిన ప్రతీసారి మోదీ తనకు మంచి మిత్రుడనీ, భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం చేసుకోబోతున్నట్లు చెప్పినట్లు తెలిపారు. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిన వెంటనే, తదుపరి ఒప్పందం భారత్‌తోనే అని ట్రంప్ స్వయంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.అయితే వాణిజ్యం విషయంలో భారత్‌కు స్పష్టమైన విధానాలు ఉన్నాయని, ఏ దేశంతోనైనా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు తన సర్వాధికారాన్నీ, స్వతంత్రతను కాపాడుకునే విధంగానే సంప్రదింపులు జరుపుతుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇక ప్రతీ ఏడాది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతూనే ఉంటాయి. భారత్?అమెరికా మధ్య చర్చలు ఎప్పుడూ నిలిచిపోలేదని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. ఇరు పక్షాలు నిరంతరం సంప్రదింపుల్లోనే ఉన్నాయని చెప్పారు. గత ఏడాది డిసెంబర్ చివరి వారంలో వాణిజ్య?పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 10, 11 తేదీల్లో ఉప యూఎస్టీఆర్ రిక్ స్విట్జర్ నేతృత్వంలోని బృందం భారత్ పర్యటన తర్వాత ఈ సమావేశం జరిగింది. జనవరి 12న తన బాధ్యతల స్వీకరణ సందర్భంగా భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్, వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరు దేశాలు చురుకుగా పనిచేస్తున్నాయని చెప్పారు.భారత్, అమెరికా మధ్య సంబంధాలు ఉమ్మడి ప్రయోజనాలకే పరిమితం కావని, అత్యున్నత స్థాయిలో బలమైన అనుబంధం ఉందన్నారు.నిజమైన మిత్రులు విభేదించినా, చివరకు పరిష్కారం కనుగొంటారని గోర్ వ్యాఖ్యానించారు.ట్రంప్ ప్రభుత్వం విధించిన 50 శాతం వరకు ఉన్న భారీ సుంకాలు ద్వైపాక్షిక సంబంధాలపై ఒత్తిడి తెచ్చాయని అధికారులు పేర్కొన్నారు. అదనపు దిగుమతి సుంకాల అంశంతో పాటు, గత ఏడాది మేలో భారత్?పాకిస్తాన్ ఘర్షణ ముగిసిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, వాషింగ్టన్ కొత్త వలస విధానం వంటి అంశాలపై కూడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం సానుకూల వృద్ధి నమోదు చేస్తోందని చెప్పారు. ఈ ఏడాది మాత్రం ఒప్పందంపై సంతకాలు చేసే విషయంలో జాప్యానికి అమెరికా అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణమని చెప్పొచ్చు.ముఖ్యంగా చమురు కొనుగోలు విషయంలో భారత్ మొదటి నుంచి ఒక స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది. ఎన్నో ఏళ్లుగా మనం రష్యా నుంచే చమురు కొనుగోలు చేస్తూ వస్తున్నాం. కానీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దంటూ ట్రంప్ పదేపదే ఆంక్షలతో భారత్‌ను బెదిరింపులకు గురి చేస్తున్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా వారితో వ్యాపారం ఆపకపోతే టారిఫ్‌ను 500 శాతానికి పెంచడానికి సిద్ధమవుతున్నట్లు ప్రత్యక్ష హెచ్చరికలకు దిగడం కూడా భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం జాప్యానికి కారణంగా నిలిచింది. ఇటీవలే వెనిజులాను తమ కబంధ హస్తాల్లోకి తీసుకున్న అమెరికా.. తమ నుంచి మాత్రమే చమురును కొనాలంటూ భారత్ సహా ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదు.పైగా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని రష్యాఆపాలనే ఉద్దేశంతోనే ఆ దేశం నుంచి చము రు కొనుగోలు చేస్తున్న దేశాలపైభారీ సుంకాలువిధించేందుకు సిద్ధమవుతున్నట్లు ట్రంప్ తనను తాను సమర్థించుకున్నారు. అంతేకాదు కేవలం సుంకాల విషయంలోనే వారం వ్యవధిలో తాను సంతోషంగా లేనన్న విషయంమోదీకి తెలుసనిఒకసారి, ‌ జరగకపో వడానికి కారణమేంటనే అమెరికా ఆత్మవిమర్శ చేసుకోవాలి.


# రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా మండల స్థాయిలో కార్యాచరణాత్మక వ్యవసాయ ప్రణాళికలు అమలు చేయాలి

**నిర్దేశించిన గడువులోపు ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి**
**రైతుల తలసరి ఆదాయం పెంచడానికి మల్లెపూలు, డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి మరియు అరటి వంటి పంటలను సాగు చేయించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు, జనవరి 17 (శ్రీచక్ర): జిల్లాలో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా మండల స్థాయిలో కార్యాచరణ వ్యవసాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ క్రాప్ బుకింగ్, రైతు సేవా కేంద్రాల యాక్షన్ ప్రణాళిక తదితర అంశాలపై వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో, మండల వ్యవసాయ శాఖ అధికారులతో, రైతు సేవ కేంద్రం అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఉల్లి, పత్తి పంటల సేకరణలో ఎదురైన సాంకేతిక మరియు ఇతర సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రాబోయే కందులు, శనగలు, మిర్చి పంటల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు... పంట సేకరణ ప్రక్రియలో రైతులు ఇబ్బంది పడకుండా, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడడమే తన ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.. రైతులు సాగు ప్రారంభం చేసినప్పటి నుండి పంట మార్కెటింగ్ వరకు ఎదుర్కొనే ప్రతి అంశాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి సమస్యలకు ముందస్తు పరిష్కారాలతో కూడిన స్పష్టమైన యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.. రైతు సేవా కేంద్రాల ద్వారా అమలు చేయాల్సిన ప్రణాళిక గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు... రైతు సేవా కేంద్రాల స్థాయిలో ఉండే అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్ వారి పరిధిలో అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు బాధ్యత వహించాలన్నారు...ఈ?క్రాప్ బుకింగ్ నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల పరిధిలోని ఉన్నటువంటి భూమిలో ఈ ఏడాది ఏ పంట ఎంత నష్టపోయింది, వచ్చే ఏడాదికి ప్రణాళిక ఏమిటి, పంట మార్పిడి ఎంత చేస్తారు, ఉద్యానవన విస్తరణ ఎంత చేస్తారు, డ్రిప్ ఇరిగేషన్ ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేస్తారు, ప్రకృతి వ్యవసాయం ఎంతవరకు విస్తరిస్తారనే ప్రణాళిక కావాలన్నారు.. 'పోస్ట్ హార్వెస్ట్' (పంట కోత అనంతర పద్ధతులు) మరియు మార్కెటింగ్ అనేది చాలా ముఖ్యమని సంబంధిత అంశం పై ఏం చేస్తే బాగుంటుందో అనే ప్రణాళిక కూడా ఉండాలన్నారు. తుంగభద్ర ఒఒఅ నుండి నీరు ఆగిపోయిందని, దీని గురించి మేము 2 నెలల ముందే చెప్పామని, సంబంధిత విషయం గురించి రైతులకు మీరు చెప్పకపోతే సంబంధిత అధికారులు బాధ్యత వహిస్తారన్నారు.. సుంకేసుల బ్యారేజ్ లేదా గాజులదిన్నె ప్రాజెక్ట్ సమీపంలో వరి (జూజీటటఎ) సాగును ప్రోత్సహించవద్దన్నారు.. వరికి నీరు చాలా ఎక్కువ అవసరమని, వరి పంట కాకుండా ఇతర పంటలను ప్రోత్సహించాలన్నారు. గత ఏడాది ఉల్లి పంట విషయంలో చాలా సమస్యలు వచ్చాయన్నారు. అందు వల్ల ఈ అంశంలో రైతులను చైతన్యవంతం చేయాలన్నారు. గరైతులకు సబ్సిడీపై డిబ్లర్లు, డ్రిప్, రైజ్డ్ బెడ్ మెషీన్లను 70 శాతం సబ్సిడీ తో అందించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.. ఈ సాగు విధానాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు ఆమోదం చేయగానే అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఏడాది జాస్మిన్ (మల్లెపూలు) సాగు కనీసం 1000 ఎకరాలలో ప్రారంభించాలన్నారు.. ఉద్యానవన విస్తీర్ణంలో భాగంగా ఉల్లి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, ఆ స్థానంలో డ్రాగన్ ఫ్రూట్, స్వీట్ ఆరెంజ్ (నారింజ), బొప్పాయి, అరటి, మరియు జామ వంటి పండ్ల తోటలను 10 వేల ఎకరాలలో పెంచాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు..అదే విధంగా అన్నిటికీ డ్రిప్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించే పంటకు తగిన ధర లభించాలన్నదే తన ఏకైక లక్ష్యం అని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల తలసరి ఆదాయం పెంచడానికి మల్లెపూలు (ఏజీబఎతినివ), డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి మరియు అరటి వంటి పంటలను సాగు చేయాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ అధికారులను ఆదేశించారు... ఆయా మండలాల్లో పండే పంటల ఆధారంగా కోల్డ్ స్టోరేజీలు, పాలీ హౌస్‌లు, ప్యాక్ హౌస్‌లు, సోలార్ కోల్డ్ రూమ్స్, మరియు డ్రైయర్ల ను ప్రోత్సహించాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ అధికారులను ఆదేశించారు... యూరియా కి సంబంధించి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు..సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు..

## నవనీత పబ్లిక్ స్కూల్‌కు ప్రతిష్టాత్మక ఈ-టెక్ ఎక్స్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు




కోట :జనవరి 17 (శ్రీ చక్ర):జాతీయ స్థాయి పోటీ భారతదేశం నలుమూలల నుంచి వందలాది పాఠశాలలు ఈ అవార్డుల కోసం పోటీ పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిక విధానంలో భాగంగా కఠినమైన విద్యా ప్రమాణాలు,సాంకేతికత వినియోగం వంటి అంశాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎంపికైన అతికొద్ది పాఠశాలల్లో నవనీత పబ్లిక్ స్కూల్ ఒకటిగా నిలిచింది.ఈ సందర్భంగా వి.వినోద్ ను ఘనంగా సన్మానం చేశారు.పాఠశాల సాధించిన ఈ అద్భుత విజయానికి గాను,కీలక బాధ్యత వహించిన వి.వినోద్ కి నిర్వాహకులు హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించి,అవార్డును అందజేశారు.ఈ ఘనత సాధించినందుకు పాఠశాలలోని బోధన,బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.వినోద్,పాఠశాల యాజమాన్యాని కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.విద్యా రంగంలో అత్యుత్తమ సేవలందిస్తున్నందుకు గాను సి వి ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటి ద్వారా నడుపుతున్న నవనీత పబ్లిక్ స్కూల్‌కు మరోసారి ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం గమనార్హం.అనంతరం వి. వినోద్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల అందిస్తున్న నాణ్యమైన విద్యకు,ఈ అవార్డు ఒక గుర్తింపు అని,దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



కోట: జనవరి 17 (శ్రీ చక్ర):కోట మండలంలోని కొక్కపాడు, వంజివాక గ్రామాల్లో శనివారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో చర్చించిన అంశాలు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ఉల్లికోడు సమస్య అధికంగా ఉందని రైతులు తెలియజేశారు.దీనికి నివారణ చర్యగా ఫిప్రోనిల్ గ్రానూల్స్ ఎకరాకి 8 నుంచి 10 కేజీలు వాడుకోవాల్సిందిగా తెలియజేశారు.అదేవిధంగా క్లోరోపైరిపోస్ 50% ఈసీ 2.5 మి. లీ లీటర్ పిచికారి చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి ఎమ్.సుచేంద్ర ప్రసాద్ తెలియజేశారు. ఇందులో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్,వి ఏ ఏ లు సుబ్రహ్మణ్యం, రాజశేఖర్,రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎంవి రావు ఫౌండేషన్ పురస్కార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కోట: జనవరి 17 (శ్రీ చక్ర):కోట మండలంలోని చెందోడు గ్రామంలో స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17సంవత్సరాలు పూర్తి చేసుకుని 18సంవత్సరాల అడుగుపెడు తున్న సందర్భంగా ఉపాధ్యాయులకు,కళాకా రులకు, ఉత్తమ సేవా రత్న లకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించబడుతుందని ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.పై వేదిక నెల్లూరు జిల్లా కోట మండలం విద్యానగర్ గ్రామంలోని శ్రీ విద్యా వికాస్ పాఠశాల ఆవరణలో సభ వేదికపై నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## 35 ఏళ్లుగా కొండచుట్టు ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా..శ్రీ అగస్తీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



వరదయ్యపాలెం జనవరి 17(శ్రీ చక్ర) కొండ చుట్టు ఉత్సవానికి శివపార్వతులు పయనంగత 35 ఏళ్లుగా కొండ చుట్టు ఉత్సవాల్లో పాల్గొంటుండడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.శనివారం ఉదయం నారాయణవనం మండలం సముదాయం లోని శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయంలోని శ్రీ పార్వతీ పరమేశ్వరులను కొండ చుట్టు ఉత్సవాలకు సాగనంపే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని స్వామి, అమ్మవార్ల సేవలో తరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముదాయం లోని శివ పార్వతులతోపాటుతుంబురు, పాలమంగళం, ఎలకాటూరు ఇలా చుట్టూ ప్రక్కల గ్రామాల్లో ఉన్న దేవతామూర్తులు అందరూ ఏటా కనుమ పర్వదినాన సాయంత్రం నగరి చేరుకొని కొండ చుట్టు ఉత్సవంలో ఊరేగిస్తారన్నారు. గతంలో కొన్ని గ్రామాల మధ్య గొడవలు తలెత్తడంతో ఈ ప్రాంత దేవుళ్ళు కొండ చుట్టు లో పాల్గొనడం ఆగిపోయిందన్నారు.అప్పట్లో మంత్రిగా ఉన్న రెడ్డి వారి చెంగా రెడ్డి ఆదేశానుసారం వైస్ ఎంపీపీ గా ఉన్న తాను కోనేటి ఆదిమూలం గోవిందస్వామి కలిసి టిటిడి అధికారులు, గ్రామస్తులతో మాట్లాడి 1990వఏటఈ ప్రాంతదేవుళ్ళుమళ్లీ కొండచుట్టు లో పాల్గొనే విధంగా చేశామని ఎమ్మెల్యే ఆదిమూలం గుర్తు చేసుకున్నారు.కొండ చుట్టు ఉత్సవం పేరిట అందరు దేవుళ్ళు ఒక చోటికి చేరి భక్తులను కటాక్షించడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమాన్ని మన భవిష్యత్ తరాలు కూడా కొనసాగించడం ద్వారా మన సాంప్రదాయం సజీవంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు.

## సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న కొల్లు వెంకన్న ఫౌండేషన్!

**నిరుపేదలకు స్వీట్లు నూతన వస్త్రాలు పంపిణీ.**
**భారీగా తరలివచ్చిన ఆశావాహులు**



కాజులూరు, జనవరి 17( శ్రీచక్ర) గత 30 సంవత్సరాలుగా సేవే లక్ష్యంగా కొల్లు వెంకన్నా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు పలు సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు కొల్లు వెంకన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,పెనుమళ్ళ సహకారం సంఘం అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఈమేరకు సంక్రాంతి పురస్కరించుకుని కాజులూరు మండలం అయితపూడి గ్రామంలో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరంతరంగా కొనసాగుతున్న సంప్రదాయం మేరకు పేదలకు సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన స్వగృహంలో మహిళలకు చీరలు, స్వీట్లు, పురుషులకు దుప్పట్లు, తువ్వాళ్లు పంపిణి చేశారు . వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సుమారు 500 మందికి నూతన వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని కొల్లు వెంకటేశ్వరరావు తోపాటు ఆయన భార్య వరలక్ష్మి, కుమారులు చైతన్య కృష్ణ, కోడలు మణికుమారి, బావలు పంపన వెంకటేశ్వరరావు,శకుంతల, సురిశెట్టి రామస్వామి,రాణి కుటుంబ సభ్యులు బంధుమిత్రులుతో కలిసి ఉత్సాహంగా ఉల్లాసంగా ఇక్కడకు వచ్చిన వారికి ప్రేమతో అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు గత 30 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు చేస్తూ పెనుమళ్ళ సొసైటీ చైర్మన్‌గా, ద్రాక్షారామం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సేవలు ప్రస్తుతం సేవలందిస్తున్న వెంకటేశ్వరరావు అయిత పూడి గ్రామ మాజీ సర్పంచ్ గా, ఆక్వా సాగులో రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డును సొంతం చేసుకున్న వెంకటేశ్వరరావు గొల్లపాలెం లైన్స్ క్లబ్ సెక్రటరీగా సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామస్తులు తోపాటు పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు.

## స్వేచ్ఛగా ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలు

అమలాపురం,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వానంశెట్టి సుభాష్,రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ వి ఎన్ మాధవ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వచ్చారు.ఈ సంద ర్భంగా వారు మీడియాతో మాట్లా డారు.గోదావరి జిల్లాల్లో ప్రజలు సంక్రాంతి పండుగను స్వేచ్ఛగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నా రని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.దేశ విదేశాల నుండి వచ్చి మరీ ఉమ్మడి కుటుంబాలతో పండుగను జరుపు కోవడం గోదావరి జిల్లాలకే సాధ్య మని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. జగ్గన్న తోట ప్రభల ఉత్సవానికి రాష్ట్ర పండుగ హోదా ఇవ్వడంతో లక్షలాది మంది వచ్చి ఏకాదశ రుద్రులను దర్శించుకున్నారని మంత్రి సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు రని తెలిపారు.గత ప్రభుత్వం రాజకీయ కోణాల్లో చూసి కులాల మధ్య ఆకర్షిస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు.జగ్గన్న తోట ప్రభల తీర్థం కు రాష్ట్ర పండుగ హోదా ఇవ్వడంతో దీనికి మరింత ప్రాశస్త్యం లభిస్తుందని మాధవ్ సంతోషం వ్యక్తం చేశారు.

# ట్రేడ్ బకాయిలపై 'కొరడా

### షరాఫ్ బజార్‌లోని 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు



కర్నూలు, జనవరి 17 (శ్రీచక్ర): నగరపాలక సంస్థకు రావాల్సిన ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లను నగరపాలక సిబ్బంది వేగవంతం చేశారు. బకాయిలు చెల్లించని వ్యాపారులపై సిబ్బంది కఠిన చర్యలు చేపడుతున్నారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని దుకాణదారులపై నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగుతున్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ క్రమంలో శనివారం షరాఫ్ బజార్ పరిధిలో సుమారు రూ.15 లక్షల ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించని 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు జారీ చేశారు. అలాగే క్లోజర్ నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయిలు చెల్లించకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న మూడు షాపులను సీజ్ చేశారు. మున్సిపల్ నిబంధనలను అతిక్రమిస్తూ వ్యాపారాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, బకాయిలు చెల్లించని పక్షంలో మరింత కఠిన చర్యలు తప్పవని ప్రజారోగ్య సిబ్బంది హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించడం ప్రతి వ్యాపారి బాధ్యత అని పేర్కొంటూ, వెంటనే బకాయిలు చెల్లించి సహకరించాలని నగరపాలక సిబ్బంది వ్యాపారులను కోరారు. నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజా సౌకర్యాల నిర్వహణకు ఈ వసూళ్లు ఎంతో కీలకమని వివరించారు. ఈ తనిఖీల్లో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఆర్.రాజు, మునిస్వామి, అనిల్ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ ల ద్వారా వచ్చిన అర్జీలను పత్వరితగతిన పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, జనవరి 17 (శ్రీచక్ర) : రెవెన్యూ క్లినిక్ లు, స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన అర్జీలను పత్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి డిఆర్ఓ ను ఆదేశించారు. శనివారం ఉదయం రెవెన్యూ సమస్యలు, ఏపీఐఐసి అంశాల పై కలెక్టర్ డిఆర్ఓ, ఆర్డీఓలు, ఏపీఐఐసి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ క్లినిక్ లు, స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధించి పురోగతిని డీఆర్వో, ఆర్డీవో లను అడిగి తెలుసుకున్నారు.. పత్తికొండ, కర్నూలు ఆర్డీఓ కార్యాలయాలలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ లలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు..త్వరలో ఆదోని డివిజన్ కు సంబంధించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ ను కూడా నిర్వహించి పెండింగ్ లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ, ఆర్డీవో ల ను ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించి ఎంవోయూ చేసుకున్న పరిశ్రమలన్నిటికి ఫౌండేషన్ స్టోన్ వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఆర్డీఓ అజయ్ కుమార్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ యోగి వేమన జయంతిని కర్నూలు జిల్లాలో అధికారికంగా నిర్వహించాలి

### జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం

కర్నూలు , జనవరి 17 (శ్రీచక్ర): జనవరి 19న ప్రజాకవి, సహజకవి, తాత్వికుడు శ్రీ యోగి వేమన జయంతిని కర్నూలు జిల్లాలో అధికారికంగా నిర్వహించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం బృందం కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ కి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ శ్రీ యోగి వేమన జయంతిని జనవరి 19న అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జీవో విడుదల చేసింది. ఇందుకు అనుగుణంగా కర్నూలు జిల్లాలో కూడాఅధికారికంగా, ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోకర్నూలు నగర అధ్యక్షులు ఇన్నెం రజనీకాంత్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి తూముకుంట ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు ధారా హరినాథ్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మంచాల ఇంద్ర సేన రెడ్డి, సురేష్ రెడ్డి , లోకా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డిలు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి చివరి నాటికి వివిధ ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించి సివిల్ పనులను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, జనవరి 17 (శ్రీచక్ర): ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, ఏపిఏంఎస్ఐడిసి, ఏపిఈడబ్ల్యుఐడిసి మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఓం ఐ జఅ) వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనులు ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, ఏపిఏంఎస్ఐడిసి, ఏపిఈడబ్ల్యుఐడిసి మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఓం ఐ జఅ) వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనుల పురోగతి, క్వాలిటీ కంట్రోల్ అంశాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ నిధులు ఏవీ వృథా చేయకుండా, ఫిబ్రవరి చివరి నాటికి మొత్తం నిధులను ఖర్చు చేసి ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, ఏపిఏంఎస్ఐడిసి, ఏపిఈడబ్ల్యుఐడిసి మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఓం ఐ జఅ) వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనులు నాణ్యతతో ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.. నిర్మాణ పనులలో కచ్చితంగా నాణ్యతను పాటించాలని, క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.. అదే విధంగా బిల్లులు ఆన్లైన్ లో అప్లోడ్ చేయించే ప్రక్రియ కూడా ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ధనిబాబు, భాస్కర్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్ లు..వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ రాజ్ ఎస్ఈ వేణుగోపాల్ , ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, ఏపిఏంఎస్ఐడిసి ఈఈ చిరంజీవులు, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కడప, శివసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సర్క్యులర్ ఎకానమి లో భాగంగా వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచాలి

### పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్ షిప్ లకు సంబంధించి ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి






కర్నూలు , జనవరి 17 (శ్రీచక్ర): వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ పటిష్టత, పబ్లిక్, ప్రైవేట్, భాగస్వామ్య ప్రాజెక్టుల ఏర్పాటు పై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో సర్క్యులర్ ఎకానమి,పబ్లిక్, ప్రైవేట్, భాగస్వామ్య ప్రాజెక్టుల ఏర్పాటు పై కలెక్టర్ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై చర్చించారు..వస్తువులను పారవేయకుండా, వాటిని తిరిగి ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడం జరగాలన్నారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. పంటలకు సంబంధించిన వ్యర్థాల ద్వారా అవసరమైన వస్తువులు, సంచులు, తాళ్ళు, ప్లేట్లు తదితరాలను తయారు చేయటం, వనరుల పునఃవినియోగం, మరమ్మత్తు, పునరుద్ధరణ, రీసైక్లింగ్ చేయడం, తద్వారా వ్యర్థాలను తగ్గించి, ప్రజల అభివృద్ధికి దోహదపడే విధంగా పరిశ్రమల ఏర్పాటు చేయడం లాంటి కొత్త అంశాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం ( పి పి పి ) ద్వారా ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హోటళ్లు, ఉద్యోగాలు కల్పించే సంస్థలు, పరిశ్రమలు, రిక్రియేషన్ సెంటర్ లు తదితర ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ అంశంపై పది రోజుల్లోపు నివేదికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అలాగే పి పి పి మోడ్ లో పాల్గొన్నదల్చిన వారిని కూడా గుర్తించి, ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాధ్ , పరిశ్రమల శాఖ జి.ఎమ్.జవహర్ బాబు , సిపిఓ భారతి , డిపిఓ భాస్కర్ , మెప్మా పి.డి. శ్రీనివాసులు , డి.ఆర్.డి.ఏ ఏపీడీ నరసమ్మ , ఏ.పి.ఎం.ఐ.పి ఏ పి డి అశోక్ కుమార్ పాల్గొన్నారు. డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , ఆదోని , పత్తికొండ ఆర్డీవోలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు: నగరపాలక సంస్థ అధికారి పి.విశ్వనాథ్





కర్నూలు , జనవరి 17 (శ్రీచక్ర): నగరంలో రానున్న వేసవి కాలంలో ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారి పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అశోక్‌నగర్‌లోని నీటి శుద్ధి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. నీటి శుద్ధి ప్రక్రియలో ఉపయోగించే ఫెర్రిస్ ఆలమ్, లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సిలిండర్ల వినియోగంపై పూర్తి స్థాయి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. శుద్ధి కేంద్రంలోని ఎలక్ట్రికల్ మీటర్లు, స్కాబ్ యూనిట్‌ను పరిశీలించి, భద్రతా పరంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాక్ నిల్వ పట్టికలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించి, ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర తాగునీటి సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. లీకేజీలు, సరఫరా సమయం అంశాలపై పూర్తి స్థాయి పర్యవేక్షణ పెట్టాలని సూచించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో 0.15 టీఎంసీ, సుంకేసుల ప్రాజెక్టులో 1.2 టీఎంసీ నీటి నిల్వలపై ఎప్పటికప్పుడు జలవనరుల శాఖతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టులో 1 టీఎంసీ నీటిని నిల్వ చేసుకునేలా జలవనరుల శాఖ అధికారులతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్, ఇంచార్జి కేశవ్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం :మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





కర్నూలు స్పోర్ట్స్, జనవరి 17 (శ్రీచక్ర) : క్రీడల అభివృద్ధికి కృషి చేస్తూ యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఎస్టిబిసి కళాశాల మైదానంలో టిజిబి, లక్కీ టు వెంకటేశ్వర్లు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో క్రీడలు అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టమన్నారు. క్రికెట్ పోటీలలో 80 జట్లు పాల్గొనడం విశేషం అన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ధ్యేయంగా టీజీబి, లక్కీ టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, తన తనయుడు టీజీ భరత్ పేరు మీద మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 50వేల రూపాయలను నిర్వాహకులు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా క్రమశిక్షణ గల పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి వారు ఎంచుకున్న రంగాలలో మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందని టీజీ తెలిపారు. అలాగే క్రీడల్లో పాల్గొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకునే శక్తి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు లక్కీ టు గోపి తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు ను స్మార్ట్ సిటీ గా రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు , జనవర 17 (శ్రీచక్ర): కర్నూలును స్మార్ట్ సిటీ గా రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కర్నూలు స్మార్ట్ సిటీ కి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ విహార్, బళ్లారి చౌరస్తా దగ్గర ఫ్లైఓవర్ నిర్మాణాలకు, చెన్నై - సూరత్ ఎక్స్ప్రెస్ వే తో నగరానికి బైపాస్ తో అనుసంధానంకు చెందిన సర్వేలను పూర్తి స్థాయిలో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగ కర్నూలు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంపై అధికారులతో సమీక్షించారు. వెంకటరమణ కాలనీకి 24 గంటల నీటి సరఫరాకు సంబంధించిన పైలెట్ ప్రాజెక్టు, నీటి సరఫరా, పైప్లైన్ ల ఏర్పాటు, కర్నూలు నగరంలో ప్రవహిస్తున్న తుంగభద్రా నది , హంద్రీ నది , కేసీ కాలువల సుందరీకరణ పనులపై అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డు విస్తరణ అంశాలపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ , ఎస్.ఇ. రమణమూర్తి ,ఇ.ఇ.మనోహర్ రెడ్డి , ఆర్ అండ్ బి డిఇ ఫణి రామ్ , టిపిఓ అంజాద్‌భాష,కేఎంసి డెవలప్మెంట్ డైరెక్టర్ లు క్షత్ర పతి రెడ్డి , సందీప్ కుమార్,సాయిమ్,నేషనల్ హైవే ఇంజనీర్లు శ్రీనివాసులు , వరుణ్ పాల్గొన్నారు



# తుమ్మల చెరువు షాది ఖానా నిర్మాణం ఎప్పుడు జిల్లా

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్



మార్కాపురం జనవరి 17 ( శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో పర్యటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ మహబూబ్ వలి మాట్లాడుతూ. ఇక్కడ ఎన్నోఏళ్లుగానివసిస్తున్నటువంటి. ముస్లిం కుటుంబాల ను ఏ రాజకీయ నాయకులు వచ్చిన తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే షాది ఖానా నిర్మాణం చేపడతామని చెప్పి గద్దె నెక్కంగనే ఇక్కడ మనోభావాలను పట్టించుకోరు ఇకనైనా రాజకీయాల లు పక్కన పెట్టి షాది ఖానా నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు అనంతరం ప్రఖ్యాతగాంచిన కడప దర్గా తర్వాత తుమ్మలచెరువు పీర్ల పండుగ ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి గాంచిందని కులమతాలకు అతీతంగా ఈ పండు ను ఎంతో భక్తి శ్రద్ధలతో చేసుకుంటామని కనీసం మౌలిక వసతులు ప్రభుత్వాలు కల్పించాలని ఉమ్మడి జిల్లా మైనారిటీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తర్లపాడు మండల డిప్యూటీ యం పి పి డి ఓ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ తుమ్మలచెరువు గ్రామ పెద్దలు సయ్యద్ అమిర్, సయ్యద్ గౌస్, షేక్ షఫీ మరియు అనేకమంది తుమ్మలచెరువు గ్రామ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## నందీశ్వరుని విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి ఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందించిన బిజెపి నేతలు



మార్కాపురం జనవరి 17 (శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు మండలంలోని జగన్నాధపురం గ్రామంలో వీరభద్ర స్వామి దేవాలయం నందుగల పవిత్ర నందీశ్వరుడి విగ్రహాన్ని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన ఘటనపై బిజెపి నేతలు మార్కాపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.. సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో హిందూ దేవాలయాలపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని కోరడం జరిగినది.. ఈ కార్యక్రమంలోపివి కృష్ణారావు భారతీయ జనతా పార్టీ..మార్కాపురం అసెంబ్లీ, బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్శాసనాల సరోజిని, బిజెపి జిల్లామహిళా విభాగం నేతమద్దెల లక్ష్మీదేవి, అల్లేకుల సుబ్బారావు, రామకృష్ణ.. లు పాల్గొన్నారు..

## మార్కాపురం జిల్లా అభివృద్ధి శరవేగంగా సాగుతోంది బీజేపీనేత డా. ఏలూరి

మార్కాపురం జనవరి 17 ( శ్రీ చక్ర) మార్కాపురం జిల్లాలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. జిల్లాలో ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ భవనాల నిర్మాణం, జిల్లాకు ప్రాణాధారమైన వెలిగొండ ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాగా అవతరించిన తరువాత పరిపాలనను ప్రజలకు మరింత దగ్గర చేయాలనే లక్ష్యంతో నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం త్వరలో మొదలవుతుందని చెప్పారు, అదే విధంగా రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, వ్యవసాయం తదితర వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటు కూడా క్రమంగా పూర్తవుతాయని ఆయన నమ్మకం వ్యక్తంచేశారు. దీనివల్ల జిల్లా ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. జిల్లాగా అవతరించిన మార్కాపురం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా ముందుకు తీసుకువెళ్తోందని ఏలూరి స్పష్టం చేశారు. గతంలో లేనంతగా జిల్లాలో ఆధ్యాత్మిక అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా, మార్కాపురం జిల్లా కేంద్రంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధి పనులు, గిద్దలూరు నియోజకవర్గంలో నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. అలాగే కనిగిరి నియోజకవర్గంలోని భైరవకోన ఆలయం, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని శ్రీ బాల త్రిపురసుందరీదేవి ఆలయాలు కూడా కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చెందితాయని వెల్లడించారు. అభివృద్ధి, ఆధ్యాత్మికత రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ మార్కాపురం జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డా. ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.



# జనసేన యువనేత కూనపురెడ్డి శివకృష్ణ ఆద్వర్యంలో రంగవల్లి పోటీలు!

**జనసైనికునిగా శివకృష్ణ సేవలు అభినందనీయం**
**శీల గ్రామంలో శివకృష్ణని పొగడ్తలుతో ముంచెత్తిన రాష్ట్ర నేతలు**
**జనసేన యువనేత ఆద్వర్యంలో అట్టహాసంగా రంగవల్లి పోటీలు**
**మొదటి మూడు బహుమతులుగా వాషింగ్ మిషన్ ,వెడ్ గ్రైండర్, మిక్సీ.పోటిలో పాల్గొన్న అందరికీ బహుమతులు**
**పోటెత్తిన జనం చూపరులను అబ్బురపరిచిన రంగవల్లులు**






కాజులూరు, జనవరి 17( శ్రీ చక్ర) జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలతో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ తనవంతుగా గ్రామంలో మహిళలను దృష్టిలో పెట్టుకుని చక్కని రంగవల్లి పోటీలు నిర్వహించడం నిర్వహించడం అభినందనీయమని రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా స్వరూప దేవి, జనసేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి లు పేర్కొన్నారు. ఈ మేరకు కాజులూరు మండలం శీల గ్రామంలో జనసేన పార్టీ మండల యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ ఆద్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకుని భారీస్థాయిలో రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా గంటా స్వరూప దేవి మాట్లాడుతూ తమ్ముడు శివకృష్ణ జనసేన సిద్ధాంతాలతో నాటినుంచి నేటివరకు ఏవిధమైన ఫలాపేక్ష ఆశించకుండా పార్టీ కోసం పనిచేయడం గర్వంగా ఉందని గత కొన్నేళ్ల క్రితం కాజులూరు మండల జనసైనికులు ప్రోత్సాహంతో శివకృష్ణ ఆద్వర్యంలో నాడు ఏర్పాటు చేసిన మండల జనసేన ఆత్మీయ సమావేశంలో పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను అప్పట్లోనే చూసానని నేడు ఇక్కడ ఏర్పాటు చేసిన రంగవల్లి పోటీలకు భారీస్థాయిలో మహిళలు తరలివచ్చి పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని శివకృష్ణ సేవలు పార్టీకి ఎంతైనా అవసరమని, తమ్ముడు శివకృష్ణ ను పార్టీ గుర్తించి భవిష్యత్తులో మంచి పదవిరాలని ఆశిస్తున్నట్లు స్వరూప దేవి తన మనసులో మాటను వెలుబుచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలో జనసేన పార్టీకి మంచి చురుకైన జనసైనికులు ఉన్నారని త్రిముఖ పోటీలో నాడు జనతాపార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ కి పోలైన ఓట్లే పార్టీ బలాన్ని జనసైనికులు తెలియజేసారని పేర్కొన్నారు.గత ఎన్నికల్లో పోటీపార్టీ ఆదేశాల మేరకు ఇక్కడ టిడిపి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ గెలుపు కోసం ఇంచార్జి చంద్రశేఖర్ కృషి ఎంతకైనా ఉందని ఆమె పేర్కొన్నారు. రంగవల్లి కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులంతా విజేతలేనని ప్రధానంగా ప్రధమాద్వితీయ తృతీయ బహుమతులు తీయడం తప్పనిసరి కాబట్టి వేసిన ముగ్గుల్లో చిన్నపాటి లోపాలను సరిదిద్ది విజేతల్ని ఎంపిక చేయడం అయిందని స్వరూప దేవి పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి చల్లా లక్ష్మి మాట్లాడుతూ జన సైనికుడిగా తమ్ముడు శివకృష్ణ తనకు సుదీర్ఘ పరిచయం ఉన్న వ్యక్తని గతంలో శీల గ్రామంలో తన ఆధ్వర్యంలో నిర్వహించే రంగవల్లి కార్యక్రమానికి పలుసార్లు ఆహ్వానించినా అనివార్య కారణాల దృష్ట్యా రాలేకపోయానని ఈరోజు పలు కార్యక్రమాలు ఉన్నప్పటికీ వాటి రద్దు చేసుకుని వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడ ఇక్కడ నిర్వహించే రంగవల్లి కార్యక్రమంలో జన ప్రభంజనం ప్రత్యక్షంగా చూస్తే ఒక జన సైనికునిగా శివకృష్ణ గ్రామంలో చేస్తున్న ఈ కార్యక్రమం జనసేన పార్టీకి శివకృష్ణ అంకితభావంతో చేస్తున్న చేస్తున్న కృషి పట్ల తనకు గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు మహిళలు రంగవల్లులను తీర్చిదిద్దడంలో ప్రతి ముగ్గులను ఒక ప్రత్యేకత ఉందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జనసేన యువనేత కోనరెడ్డి శివకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పురుషులు బయటకు వెళ్లి రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి ఆనందం వ్యక్తం చేస్తారని అయితే మహిళలు మాత్రం ఇంటికి పరిమితమే కొందరు ఉంటారని ఆలోచనతో మహిళను సైతం సంక్రాంతికి ఉత్తేజ పరీక్షల వారికి ఇష్టమైన ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గత ఏడు సంవత్సరాలు క్రితమే తాను శ్రీకారం చుట్టానని నాటు నుండి నేటి వరకు క్రమం తప్పకుండా ఆర్థికంగా భారమైనప్పటికీ రాజీ పడకుండా ప్రతి సంవత్సరం గతానికి భిన్నంగా సభ్యులను పెంచుకుంటూ పోటీల్లో పాల్గొన్న వారందరికీ కూడా బహుమతులు అందజేయడం ఉద్దేశంతో కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం 69 మంది రాగా ప్రస్తుతం 114 మంది పోటీల్లో పాల్గొనడం మరింతగా నాకు ఆనందం కలిగించిదని శివకృష్ణ పేర్కొన్నారు.తొలిత 114 మంది చిన్నారులు మహిళలు విద్యార్థులు వివిధ రకాల కలరులతో తీర్చిదిద్దిన రంగవల్లులను వీరు క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా సాంసంగ్ వాషింగ్ మిషన్ ను వల్లం సుష్మా కైవసం చేసుకుంది, రెండవ బహుమతి వెట్ గ్రైండర్ ను పెచ్చెట్టి మోహనలక్ష్మి, మూడవ బహుమతి మిక్సర్ గ్రైండర్ తోట సత్య లు గెలుచుకున్నారు, అలాగే వాసిరెడ్డి వరలక్ష్మి వాసిరెడ్డి లక్ష్మీప్రసన్న లో స్పెషల్ బహుమతులుగా డిన్నర్ సెట్లునుగెలుచుకున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు,సర్పంచ్ కోమలి వెంకటరమణ,గరగ కొండలరావు వాసిరెడ్డి శ్రీను,ముమ్మిడి గోవయ్య,వాసిరెడ్డి వీరబాబు, చిట్నీడి వెంకటరమణ,కోటిపల్లి లక్ష్మణ్,పంపన రవి,ముసలి సత్యనారాయణ,తిరుపతిరావు, వాసు రెడ్డి దుర్గారావు, వాసిరెడ్డి గంగరాజు, పలువురు కూటమి పార్టీకి చెందిన శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దీంతో శివకృష్ణ మాట్లాడుతూ రంగవల్లి కార్యక్రమం విజయం విజయవంతం సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశభాషలందు తెలుగు లెస్స అని పలికిన విజయనగర సామ్రాజ్య అధిపతి యాదవ కుల శ్రేష్ఠ శ్రీకృష్ణదేవరాయల వారి జయంతిని వారి చిత్రపటానికి పూలమాలతో అలంకరించిన



మార్కాపురం జనవరి 17 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా అఖిలభారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలోనిర్వహించడం అయినది. ఆ సంఘం జాతీయ నాయకులు పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ చంద్రవంశ క్షత్రియ రాజు అయినటువంటి శ్రీకృష్ణదేవరాయల వారు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించినటువంటి చరిత్రను గురించి నొక్కి వక్కాణించారు ఈ విజయనగర సామ్రాజ్యం భారతదేశం లోని దక్కను పీఠభూమి ప్రాంతంలో ఉందని దీనిని 1336లో సంగమ రాజవంశానికి చెందినటువంటి మొదటి హరిహర రాయలు వారి సోదరులు మొదటి బుక్కరాయలు స్థాపించారు పౌరాణిక చరిత్ర ఆధారంగా వీరు ఇరువురు యాదవ్ వంశానికి చెందిన చంద్రబాబు అని పి ఎల్ పి యాదవ తెలియజేశారు కృష్ణదేవరాయల వారు తులువ రాజవంశానికి మూడవ పాలకులు సామ్రాజ్యాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లి అధ్యక్షత వహిస్తూ అతను చాలామంది భారతీయులకే ఒక చిహ్నంగా పరిగణించబడ్డాడు వారు బీజాపూర్ గోల్కొండ బహుమతి మరియు ఒడిస్సా లోని గజపతి సుల్తాను ఓడించడం ద్వారా భారతదేశ దీపకల్పంలో ఆధిపత్య పాలకుడిగా రూపాంతరం చెందాడని వారు తెలియజేశారు మరియు శ్రీకృష్ణదేవరాయల వారు భారతదేశంలో ఉన్నటువంటి అత్యంత శక్తివంతమైన హిందూ పాలకులలో ఒకరిగా గుర్తించబడ్డారు ఆనాడు శ్రీకృష్ణ భగవానుడు ఈనాడు శ్రీకృష్ణదేవరాయలు ఇద్దరు యాదవ వంశంలో పుట్టారని నంది తిమ్మన గారు తన పారిజాతాపహరణం లో తెలియజేశారు అని పిఎల్ పి ఆదోని తెలియపరిచారు లేదా అనేది విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు రచించినటువంటి ప్రసిద్ధ తెలుగు సాహిత్య రచన నీవు ఆ రచన తెలుగు సాహిత్యంలో ఒక ఉత్తమ రచనగా మిగిలిపోయిందని తెలియజేశారు శ్రీకృష్ణదేవరాయల వారి బిరుదులలో ముఖ్యమైనవి సాహిత్య సమరాంగన సార్వభౌమ ఆంధ్రభోజ కన్నడ రాజ్య రామ రమణ మూరు రాయర గండ అనగా మూడు రాజ్యాలకు అధిపతి అనియు యవన రాజ్య ప్రతిష్టాపనచార్యానీయు యాదవ కులాంబరద్యమని అనగా యాదవ కులంలో సూర్యుడి లాంటివారు అని అర్థం అని వారు తెలియపరిచారు వారు కవిత్వానికి సాహిత్య పోషణకు ప్రసిద్ధి చెందారు కావున వారిని ఆంధ్రభోజ అని పేరు కూడా వచ్చింది అని తెలియపరిచారు తులవ వంశం విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన మూడో వంశం కర్ణాటకలోని తెలుగు రాష్ట్రంలో వీరి జన్మస్థలం అయినందున సులువ వంశం అనే పేరు వచ్చింది వారికి హరిహర రాయలు 1342 తురునాడు ను జయించినప్పటి నుండి ఈ వంశస్థులు విజయనగర ఆస్థానంలో రాజు ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు వీరందరూ కూడా యాదవ్ వంశానికి చెందిన వారిని చరిత్ర చెబుతుందని శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు తెలియజేశారు. ఈ యొక్క తొలివ వంశానికి మూలపురుషుడు తిమ్మరాజు అనియు ఇతని కొడుకు ఈశ్వర నాయకుడనియు గంగరాజు తెలియజేశారు. ఇంతటి ప్రతిష్ట కలిగినటువంటి శ్రీకృష్ణదేవరాయల వారి యొక్క జన్మదిన కార్యక్రమాన్ని యాదవులే కాకుండా యావత్ తెలుగు ప్రజలందరూ కూడానిర్వహించుకోవాల్సినటువంటి పరిస్థితి ఉందని ఆయన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాటమరాజు దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, కడియం అల్లూరయ్య యాదవ్ పిన్నిక చక్రపాణి యాదవ్ తాళ్ల అల్లూరి కుమార్ యాదవ్, డా.పొట్టేళ్ల శ్రీకాంత్ యాదవ్,బాల ఆంజనేయులు యాదవ్, గోసు సుబ్బారావు యాదవ్ తదితరులు పాల్గొని శ్రీకృష్ణదేవరాయ యాదవ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు...

# బద్వేల్ టిడిపిలో కోల్డ్ వార్

**ఆ నేతల మధ్య మండుతున్న పచ్చగడ్డి**
**ఐవిఆర్ఎస్ కాల్ తో మొదలైన గ్యాప్**
**కలవరం రేపుతున్న రాజకీయ క్రీడ**
**ఎన్నికల వాతావరణం తలపిస్తున్న బద్వేల్ పాలిటిక్స్**
**సంక్రాంతి వేడుకలకు వెళుతున్న డి సి సి జి బి చైర్మన్ ను అడ్డుకున్న పోలీసులు**
**ఖండించి అడ్డు నిలబడిన శ్రేణులు**
**కడప జిల్లాలో కలకలం రేపిన ఘటన**

బద్వేలు ,ఒకనాటి టిడిపీ కంచుకోటగా పేరొందిన బద్వేల్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పార్టీలో అంతర్గత విభేదాలు బహిర్గతమవుతూ నేతల మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మధ్య కొనసాగుతున్న కోల్డ్వార్ తాజాగా జరిగిన ఘటనతో తెరపైకి వచ్చింది. ఇద్దరూ ఒకప్పుడు అన్యోన్యంగా పార్టీ కార్యక్రమాలను నడుపుతూ ముందుకు తీసుకెళ్లారు. ప్రతి కార్యక్రమంలో కలిసే పాల్గొన్న ఈ నేతలు ఇప్పుడు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడమే చర్చకు దారి తీసింది. ఐవీఆర్ఎస్ కాల్ వ్యవహారంతో మొదలైన విభేదాలు క్రమ క్రమంగా వేడెక్కి రాజకీయ చిచ్చుగా మారాయన్న ప్రచారం ఊపందుకుంది. గురువారం కలసపాడు మండలం కలసపాడులో 'మన ఊరు?మన సంక్రాంతి' కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని గ్రామస్తులు ముందుగానే ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు ఆయన కార్యక్రమానికి బయలుదేరగా మార్గమధ్యలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. కలసపాడు మార్గంలో ఎస్ఐ సూర్యనారాయణ రెడ్డిని సంక్రాంతి వేడుకలకు వెళ్ళరాదని అడ్డుకున్నారు. కార్యక్రమానికి వెళ్తే గొడవలు జరుగుతాయని, ఎట్టి పరిస్థితుల్లో అక్కడికి వెళ్లవద్దని సూచించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు వెళుతున్నానని, అధికార పార్టీ నేతగా ఎలాంటి సమస్య ఉండదని చెప్పినా ఎస్ఐ వినలేదు. 'ఆర్డర్స్ ఉన్నాయి' అంటూ స్పష్టతలేని సమాధానాలు ఇవ్వడం తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. తమ నాయకుడిని పోలీసులు అడ్డుకున్నారనే సమాచారంతో టిడిపీ శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఆశ్చర్యకరంగా వైసీపీ నేతలు కొందరు డీసీసీబీ చైర్మన్ను ఆహ్వానించామని, అడ్డుకోవడం సరికాదని పోలీసులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సూర్యనారాయణ రెడ్డి అక్కడే భీష్మించుకుని కూర్చొని ఎవరి ఆర్డర్స్ ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.

# సబ్ కలెక్టర్ గా పులి శ్రీనివాసులు బాధ్యతలు



మార్కాపురం జనవరి 17 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా నూతన సబ్ కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన పులి శ్రీనివాసులు బాధ్యతలు అనంతరం ఎమ్మెల్యే కందుల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎమ్మార్వో చిరంజీవి సబ్ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి ఉష ఉచ్చం అందజేశాం అలాగే తర్లపాడు తాసిల్దార్ కిషోర్ కుమార్

# బెట్టింగ్ యాప్ లపై కొరడా..

న్యూఢిల్లీ, జనవరి 17, (న్యూస్ పల్స్)బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్సైట్లపై కేంద్రం కొరఢా ఝుళిపించింది. ఆన్లైన్ జూదం, బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా చితికిపోకుండా ఉండేందుకు కేంద్రం తాజాగా 242 చట్ట విరుద్ధమైన వెబ్సైట్లను బ్లాక్ చేసింది. అక్టోబర్ 2025 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త గేమింగ్ చట్టం ప్రకారం ఇప్పటివరకు దాదాపు 8 వేల వెబ్సైట్లపై నిషేధం విధించింది. నగదు ప్రమేయం ఉన్న ఆన్లైన్ గేమ్స్ను నిర్వహిస్తే భారీ జరిమానాలు తప్పవని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది.ఆన్లైన్ బెట్టింగ్, జూదం వెబ్సైట్లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. జనవరి 16వ తేదీన (శుక్రవారం) ఒక్కరోజే దేశవ్యాప్తంగా 242 చట్టవిరుద్ధమైన వెబ్సైట్లను బ్లాక్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# కాకినాడలో 84,000 కోట్ల పెట్టుబడి
## అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు

కాకినాడ, జనవరి 17,ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో సరికొత్త చరిత్ర లాంటి పెట్టుబడి రానుంది. కాకినాడ కేంద్రంగా ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సంస్థ సిద్ధమైంది. సుమారు 10 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 84,000 కోట్లు భారీ పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనున్నారు. ఈ మెగా ప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్తు కోసం 7.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, 1 గిగావాట్ పంప్డ్ హైడ్రో స్టోరేజీని వినియోగించనుండటం విశేషం. ఇది భారతదేశం నుండి అంతర్జాతీయ మార్కెట్‌కు గ్రీన్ ఎనర్జీని ఎగుమతి చేసే తొలి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలవనుంది.ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ వ్యాల్యూ చైన్‌లో కీలక భాగస్వామిగా మారుతోంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, సింగపూర్ , జపాన్ వంటి అగ్రదేశాలకు ఎగుమతి చేయనున్నారు. పర్యావరణ హితమైన ఇంధన తయారీలో అత్యాధునిక సాంకేతికతను వాడటం ద్వారా ఏపీ పారిశ్రామికంగా కొత్త పుంతలు తొక్కనుంది. కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 8,000 మంది యువతకు ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఇది కాకినాడ ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేస్తుందని భావిస్తున్నారు.ఈ భారీ ప్రాజెక్టుపై మంత్రి నారా లోకేష్ అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. కాకినాడలో ఈ మెగా ప్రాజెక్టు ఏర్పాటు కావడం ఏపీకి గర్వకారణం. ఇది రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో ఒక మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ మళ్లీ పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతోందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందాలు పూర్తి కావడంతో, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఈ ఎగుమతి టెర్మినల్ ద్వారా కాకినాడ పోర్టు గ్లోబల్ గ్రీన్ గేట్‌వేగా మారనుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు రాష్ట్రానికి భారీ ఆదాయం, యువతకు ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచేలా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఇలాంటి మెగా ప్రాజెక్టులు రాష్ట్రానికి రావడానికి దోహదపడుతున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కూటమి ఉన్నట్లా.. లేనట్లా..
### మనల్ని కాదన్నట్లు దులిపేసుకుంటున్నారా?

విజయవాడ జనవరి 17,తెలుగుదేశం పార్టీకి సీనియర్ల అవసరం ఖచ్చితంగా కనిపిస్తుంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా కేవలం చంద్రబాబు నాయుడు మీదనే ఆధారపడి ఉండేలా పార్టీ నడిచేది కాదు. కానీ చంద్రబాబు నాయుడు ఇప్పుడు విదేశాలకు వెళ్లినా, మరొకచోటకు అధికార పర్యటనకు వెళ్లినా విపక్షం చేసే విమర్శలకు మాత్రం సూటిగా సమాధానమిచ్చే సీనియర్ నేతలు కొరవడ్డారనే చెప్పాలి. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఒకరిద్దరు నేతలు తప్ప ఎవరూ పెద్దగా పెదవి విప్పడం లేదు. ఇక కొత్తగా వచ్చిన నేతలు ప్రతిపక్ష పార్టీ చేసే విమర్శలకు ఘాటుగా కౌంటర్ ఇవ్వలేకపోతున్నారు. వారి కౌంటర్లు ప్రజల్లోకి బలంగా వెళ్లలేకపోవడం పార్టీకి మైనస్ గా మారిందన్నది అందరూ అంగీకరిస్తున్నదే. మరొకవైపు కూటమిలో ఉన్న మిత్రపక్షాలు తమను కాదన్నట్లు వ్యవహరించడం చర్చనీయాంశమైంది.కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పద్దెనిమిది నెలలు కావస్తుంది. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అలాగే అభివృద్ధి పనులను కూడా అంతేస్థాయిలో ముందుకు తీసుకెళుతుంది. రాష్ట్ర భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అనేక నిర్ణయాలు తీసుకుంటుంది. మరొకవైపు కూటమి ఉన్నట్లా లేనట్లా అన్న అనుమానం కూడా కలుగుతుంది. టీడీపీని కానీ, చంద్రబాబును కానీ విపక్షాలు విమర్శిస్తే అందులో మిత్ర పక్షాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. జనసేన నేతలు కానీ, బీజేపీ లీడర్లు కానీ విపక్షాలకు కౌంటర్ ఇవ్వడం లేదు. వారు ఎందుకు మౌనంగా ఉంటున్నారో తెలియదు కానీ కూటమి ప్రభుత్వంపై చేసే విమర్శలకు కూడా టీడీపీ నేతలే కౌంటర్ ఇవ్వాల్సిన దయనీయ స్థితిని చూడాల్సి ఉంది. మెడికల్ ప్రయివేటు కళాశాలల ప్రయివేటీకరణపై కూడా మిత్ర పక్షాల నుంచి పెద్దగా స్పందన రాలేదు.నిజానికి చంద్రబాబు విదేశాల్లో ఉన్న సమయంలో భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి విమానం ల్యాండ్ అయింది. దీనిపై వైసీపీ తమ ప్రభుత్వ హయాంలో భోగాపురం చాలా వరకూ పూర్తయిందని చెప్పుకుంది. టీడీపీ నేతలు మినహా జనసేన, బీజేపీ నేతలు అసలు స్పందించలేదు. అసలు తమను కాదన్నట్లుగానే వారు వ్యవహరించారు. అలాగే రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కూడా ఒకరిద్దరు టీడీపీ నేతలు కౌంటర్ ఇచ్చారు తప్పించి జనసేన, బీజేపీలు తమది కాదన్నట్లు వ్యవహరించడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. అసలు కూటమిలో ఏం జరుగుతుందన్న అనుమానం మాత్రం టీడీపీ నేతల్లో కలుగుతుంది. మరి దీనికి సమాధానం ఎవరు చెబుతారన్నది చూడాలి.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా ఎడ్లబండి పోటీలు

నాతవరం,నాతవరం మండలం దారగంగవరంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎడ్లబండి పోటీలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, ఎస్‌ఐ వై.తారకేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి సురేష్, పంచాద హరినాథ్ ముఖ్య అతిథిలుగా హాజరై పోటీలను ప్రారంభించారు.జనసేన నాయకుడు ప్రగడ కృష్ణబాబు నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ఎడ్లబండ్ల వేగం, రైతుల నైపుణ్యం ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి.పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పంచాద వెంకటరావు (రేవళ్ల) రూ.12 వేలు, రెండవ బహుమతి మరిడిమాంబ రూ.10 వేలు, మూడవ బహుమతి పి రవి(ఎం కోటపాడు) రూ.8 వేలు, నాల్గో బహుమతి శ్రీ ఆంజనేయం (రేవళ్ల)రూ.6 వేలు, ఐదవ బహుమతి రాయపు రెడ్డి శ్రీను (చోడవరం)రూ.4 వేలు అందజేశారు. విజేతలను అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ అటెండెన్స్

విజయవాడ జనవరి 17, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ , వార్డు సచివాలయ వ్యవస్థను మరింత జవాబుదారీగా మార్చేందుకు సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇకపై సచివాలయ సిబ్బంది అందరికీ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సమయపాలనపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన సర్కార్, టెక్నాలజీ సాయంతో పనితీరును మెరుగుపరచాలని భావిస్తోంది. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఇప్పటికే ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేశారు.కొత్త నిబంధనల ప్రకారం, సచివాలయ ఉద్యోగులు ఉదయం నిర్ణీత సమయానికే విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఆలస్యంగా వస్తే, ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరుతుంది. నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సార్లు ఆలస్యంగా వస్తే, ఆ రోజు వేతనంలో కోత విధించేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానంలో ఉన్న లోపాలను అరికట్టేందుకు, ఒకరి బదులు మరొకరు హాజరు వేసే అవకాశం లేకుండా ఈ ఫేషియల్ అటెండెన్స్‌ను ప్రవేశపెడుతున్నారుసచివాలయ వ్యవస్థ ఉద్దేశమే ప్రజల చెంతకు పాలనను చేర్చడం. అయితే, క్షేత్రస్థాయిలో కొందరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఈ ఫేషియల్ అటెండెన్స్ వల్ల ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు నిర్ణీత సమయంలో అందుతాయని, వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.ప్రభుత్వ నిర్ణయంపై సచివాలయ ఉద్యోగ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే సమయంలో ఈ హాజరు విధానం ఇబ్బందికరంగా మారుతుందని కొందరు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సాంకేతిక సర్దుబాట్లు చేయాలని కోరుతున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, పారదర్శకమైన పాలన కోసం ఇలాంటి కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేస్తోంది. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేరవేసే లక్ష్యంతో 2019లో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటైంది. ప్రతి 2,000 మంది జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి, అక్కడ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సుమారు 10 నుండి 11 మంది ఉద్యోగులను నియమించారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల నుండి సంక్షేమ పథకాల లబ్ధి వరకు దాదాపు 500కు పైగా సేవలను స్థానికంగానే అందించడం ఈ వ్యవస్థ ప్రత్యేకత. సచివాలయ సిబ్బందికి తోడుగా గ్రామాల్లో ఉండే వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తారు. పరిపాలనను వికేంద్రీకరించి, అవినీతికి తావులేకుండా పారదర్శకమైన సేవలు అందించడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వం మారిన తర్వాత వాలంటీర్లను కొనసాగించలేదు. ఎక్కువ సేవలు వాట్సాప్ ద్వారానే అందిస్తున్నారు. దీంతో ఉద్యోగులకు పనిలేకుండా పోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ముంబై తరహాలో విశాఖ నగరం




విశాఖపట్టణం జనవరి 17,సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా ముంబై తరహాలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఏపీ నుంచి అధికారుల బృందం ముంబైలో పర్యటించింది. సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ విధానాలను అధ్యయనం చేసింది. ఆ విధానాలను ఇక్కడ అమలు చేసేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్నం రూపురేఖలు త్వరలోనే మారిపోనున్నాయి. ముంబై తరహాలో విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన నేషనల్ గ్రోత్ హబ్‌లో భాగంగా, విశాఖపట్నాన్ని గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం ముంబైలో విజవంతమైన సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ , ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ తరహా విధానాలను ఏపీ ప్రభుత్వం పరిశీలిస్తోంది.మరోవైపు విశాఖ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద.. కైలాసగిరి, భీమిలి మధ్య బే సిటీని అభివృద్ధి చేయాలని నీతి ఆయోగ్ సూచించింది. విశాఖపట్నం 2.0ను భోగాపురం విమానాశ్రయం వరకు విస్తరించాలని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం చుట్టూ ఏరోసిటీ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడానికి.. ఆంధ్రప్రదేశ్ అధికారుల బృందం జనవరి 12, 13 తేదీలలో పట్టణ అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేయడానికి ముంబైని సందర్శించింది. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా ల్యాండ్ మానిటైజేషన్, ఈఖాఎ ప్రీమియంల ద్వారా నిధులు ఎలా సమకూర్చుకోవాలో వీరు అధ్యయనం చేశారు.ఈ సందర్శనలో భాగంగా సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆర్థికంగా స్వయం సమృద్ధిని ఎలా సాధించాయనే దానిపై అధ్యయనం జరిపారు. అలాగే ప్రతిపాదిత భోగాపురం ఏరోసిటీ, వైజాగ్ 2.0 ప్రాజెక్టులకు బెంచ్‌మార్క్‌లుగా అఎఆఅూ నవీ ముంబై, (నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ఇన్‌ఫ్లుయెన్స్ నోటిఫైడ్ ఏరియా) నమూనాలను అధ్యయనం చేశారు. మరోవైపు ప్రస్తుతం దాదాపు రూ. 14,000 కోట్ల వార్షిక బడ్జెట్‌తో పనిచేస్తుంది, ఎక్కువగా భూమి, రియల్ ఎస్టేట్ ఆధారిత ఆదాయాల ద్వారా నిధులు సమకూరుస్తుంది.మరోవైపు నీతి ఆయోగ్ ఇటీవల డెవలపింగ్ విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ యాజ్ గ్లోబల్ ఎకనమిక్ హబ్ అనే పేరుతో నివేదికను విడుదల చేసింది, ఈ ఎకనమిక్ రీజియన్.. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు తొమ్మిది జిల్లాలను కవర్ చేస్తుంది. నీతి ఆయోగ్ నేషనల్ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ ఎంపిక చేశారు. మరోవైపు ముంబై నుంచి నేర్చుకున్న వాటి ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ వాల్యూ క్యాప్చర్, ల్యాండ్ మానిటైజేషన్ పాలసీలను అనుసరించనుంది. ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్ వైజాగ్ 2.0 ఆలోచన చేస్తున్నారు. దక్షిణాన విశాఖపట్నం ఓడరేవు నుంచి ఉత్తరాన భోగాపురం విమానాశ్రయం వరకు 200-250 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆలోచన చేస్తున్నారు. అలాగే వైజాగ్ బే సిటీని 40 చదరపు కిలోమీటర్ల ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా ప్రతిపాదించారు. కైలాసగిరి, భీమిలి మధ్య 25 కి.మీ తీరప్రాంతాన్ని వాటర్‌ఫ్రంట్ నగరంగా మార్చాలని ఆలోచనలు చేస్తున్నారు. మరోవైపు మధురవాడ, కాపులుప్పాడ, ఆనందపురంలోని ఐటీ, డేటా సెంటర్ హబ్‌లు, భోగాపురం ఏరోసిటీ,వైజాగ్‌బేసిటీవంటి ప్రాజెక్టుల ద్వారా విశాఖ రూపు రేఖలు మారుతాయని భావిస్తున్నారు.

# స్కిల్ డెవలప్ మెంట్ కేసు.. క్లోజేనా

విజయవాడ, జనవరి 17,ఏపీ సీఎం చంద్రబాబుకు మంచి రోజులు నడుస్తున్నాయి. ఆయన ఎన్ని రకాల ఇబ్బందులు పడ్డారో తెలియనిది కాదు. ఆయన అధికారంలోకి రావడం అసాధ్యం అనుకున్న రీతిలో.. సుసాధ్యం చేసి చూపించారు. కూటమి కట్టి తిరుగులేని విజయం సాధించారు. 164 అసెంబ్లీ సీట్లతో ఘనవిజయం పొందారు. దాదాపు ఏడాదిన్నర పాలనను కూడా పూర్తి చేసుకున్నారు. అయితే ఎప్పుడైతే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును అరెస్టు చేశారో.. అప్పుడే ఆయనకు టర్నింగ్ పాయింట్ అయింది. అది మొదలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. అయితే అప్పట్లో పెట్టిన కేసులు ఒక్కొక్కటి కూటమి వచ్చాక క్లోజ్ అవుతున్నాయి. అందులో ప్రధానమైన స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసును కూడా ఏసీబీ కోర్టు కొట్టి వేసింది. చంద్రబాబుతో సహా 37 మందిపై విచారణను మూసివేస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో చంద్రబాబు అవినీతి కేసుల్లో అరెస్టయిన సంగతి తెలిసిందే. ప్రధానంగా స్కిల్ డెవలప్మెంట్ పేరిట భారీ కుంభకోణానికి తెర తీసారని అప్పట్లో సిఐడి కేసు నమోదు చేసింది. రూ.371 కోట్లు దుర్వినియోగం చేసినట్లు చూపింది. ఈ కేసుల్లో అప్పటి సీఎం చంద్రబాబును బాధ్యుడిని చేసింది. 2023 సెప్టెంబర్ 9న సిఐడి అధికారులు చంద్రబాబును అరెస్టు చేశారు. 52 రోజులపాటు చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. 2023 అక్టోబర్ 31న కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు చంద్రబాబు. అటు తరువాత కూడా చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని వైసిపి ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. చివరకు అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో అప్పట్లో చంద్రబాబుకు పోరాట లభించింది..అయితే అప్పట్లో చంద్రబాబుపై ఒక్క స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసు మాత్రమే కాదు. ఓ ఐదు కేసులను పెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో కేసులో ఆయనకు విముక్తి లభిస్తూ వచ్చింది. అయితే స్కిల్ స్కామ్ కేసులో సిఐడి సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి ఏసీబీ కోర్టులో తుది నివేదికలు దాఖలు చేసింది. అయితే ఈ కేసులో తీర్పును వెలువరించే ముందు తన వాదనలు వినాలని స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అప్పటి చైర్మన్ అజయ్ రెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# చికెన్, మటన్ ధరలకు రెక్కలు




విశాఖపట్టణం జనవరి 17,సంక్రాంతి పండుగ వేళ చికెన్ ధరలు భారీగా పెరిగాయి. గతంలో రూ. 200 ఉన్న చికెన్ ధర.. ప్రస్తుతం రూ. 350 వరకు చేరింది. దీంతో చాలా మంది సీఫుడ్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కనుమ పండుగ సందర్భంగా విశాఖ ఫిష్ హార్బర్ జనసంద్రంగా మారింది. చేపలు, రొయ్యలు కొనుగోలు చేయడానికి జనం బారులు తీరారు. తెల్లవారు జామున 5 గంటల నుంచే ఎక్కువ సంఖ్యలో జనం వచ్చారు.సంక్రాంతి పండుగ సందర్భంగా చికెన్ ధర కొండెక్కి కూర్చుంది. కొద్దినెలల క్రితం కిలో చికెన్ (స్కిన్‌లెస్) ధర రూ. 200 ఉండగా.. నెల క్రితం రూ. 220 నుంచి రూ. 250 వరకు చేరింది. డిసెంబర్‌లో క్రిస్మస్ పండుగ నాటికి.. రూ. 270– 280కి చేరింది. ఇక కొత్త సంవత్సరం ప్రారంభంలోనే కోడి మాంసం ధరలు విపరీతంగా పెరిగాయి. ఇటీవల రూ. 300కు వరకు పెరిగిన చికెన్ రేటు.. పండుగ మొదలయ్యే సరికి రూ. 350 వరకు వెళ్లింది. కాగా, కనుమ పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ రేట్లు పెరిగాయి. విజయవాడలో కిలో స్కిన్ లెస్ చికెన్.. రూ. 350కి చేరింది. హైదరాబాద్‌లో చికెన్ రూ. 300 నుంచి 350 మధ్య ఉంది. అంతేకాకుండా మటన్ కూడా రూ. 1,050గా ఉంది. సాధారణ రోజులతో పోలిస్తే.. పండగ పూట చికెన్, మటన్ రేట్లు పెరిగాయి. దీంతో ప్రజలు సీఫుడ్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ ఫిష్ హార్బర్‌లో.. చేపలు రొయ్యల కోసం ఎక్కువ సంఖ్యలో వచ్చారు.కనుమ సందర్భంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ జనసంద్రంగా మారింది. చేపలు, రొయ్యల కోసం జనం అధిక సంఖ్యలో వచ్చారు. తెల్లవారుజామునే విశాఖ హార్బర్‌కు క్యూ కట్టారు. చేపలు, రొయ్యల కోసం బారులు తీరారు. దీంతో ఫిషింగ్ హార్బర్ మొత్తం నాన్వెజ్ ప్రియలతో నిండిపోయింది. చికెన్ రేట్లు పెరగడంతో.. కొనుగోలు చేయాలన్నా ఆలోచించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో.. చేపలు, రొయ్యలకు డిమాండ్ ఏర్పడింది. సైజును బట్టి బుట్ట రొయ్యలు రూ. 2 వేలకు పైగా ధర పలుకుతోంది. అయితే ఇక్కడ కూడా ధరలు ఎక్కువగా చెబుతున్నారని నాన్‌వెజ్ ప్రియులు వాపోతున్నారు.కొన్ని నెలల క్రితం చికెన్‌కు డిమాండ్ సరిగా లేకపోవడంతో పౌల్ట్రీ ఫారాల యజమానులు నష్టాలు చవిచూశారు. దీంతో ఉత్పత్తి తగ్గించారు. ఈ కారణంగానే.. ప్రస్తుతం ఉన్న డిమాండ్‌కు సరిపడా సప్లై చేయలేకపోతున్నారు. న్యూఇయర్, సంక్రాంతి పండుగ రావడంతో డిమాండ్ మరింత పెరిగింది. దానికి సరిపడా ఉత్పత్తి లేక కంపెనీలు ధరలు పెంచుతున్నాయి.కాగా, చికెన్ రేటు పెరగడానికి కోళ్లకు వేసే దాణా కూడా కారణమని తెలుస్తోంది. దాణాలో ప్రధానమైన మొక్కజొన్న వంటి పంటల ఉత్పత్తి తగ్గిపోవటంతో.. ధర పెరిగినట్లు సమాచారం. దీనికి తోడు హేచరీస్‌లో కోడి పిల్లకు రూ. 25 నుంచి రూ. 30 ఉన్న ధర.. ప్రస్తుతం రూ. 40గా పైగా పలుకుతోంది. ఇవేకాక పౌల్ట్రీ ఫారాల నిర్వహణ ఖర్చులు కూడా పెరిగడం ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు.

# పాపం... బాబు..

తిరుపతి, జనవరి 17, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గ పాలిటిక్స్ సమ్‌థింగ్ స్పెషల్. వైసీపీ మాజీ మంత్రి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీదే అక్కడ హవా. 2009 నుంచి పుంగనూరులో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న పెద్దిరెడ్డి దూకుడుకు బ్రేకులు వేసేందుకు టీడీపీ అనేక ఎత్తులు వేసింది. 2024 ఎన్నికల్లో స్పెషల్‌గా టార్గెట్ చేసినా, ఆయన విజయాన్ని మాత్రం టీడీపీ ఆపలేకపోయిందన్న చర్చ ఉంది. గత ఎలక్షన్స్‌లో పెద్దిరెడ్డి చేతిలో టీడీపీ నేత చల్లా బాబు ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా ఓడినా..రాష్ట్రంలో అధికారం రావడంతో ఇక తిరుగుండదని భావించారట చల్లా బాబు.ఎన్నో సవాళ్లను ఫేస్ చేస్తూ దాడులు, కేసుల పాలయ్యాయని వాపోతున్నారట. 2023లో టీడీపీ అధినేత చంద్రబాబు పుంగనూరు పర్యటనలో జరిగిన విధ్వంసంలో నమోదైన నాలుగు కేసుల్లో నిందితుడిగా చల్లా బాబు కడప సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కొంతకాలం అజ్ఞాతంలో ఉండాల్సిన పరిస్థితిని కూడా ఆయన ఎదుర్కొన్నారట. 2024 ఎన్నికల్లో పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పెద్దిరెడ్డిని ఓడించలేక పోయినా..ఆయన మెజారిటీని భారీగా తగ్గించారు చల్లా బాబు. ఇలా ప్రతిపక్షంలో ప్రత్యర్థి పార్టీకి టార్గెట్‌గా మారిన చల్లాబాబుకు ఇప్పుడు అధికారం వచ్చాక ప్రయారిటీ దక్కట్లేదట. పవర్‌లోకి వచ్చిన తొలినాళ్లలో కాస్త దూకుడు ప్రదర్శించి హంగామా చేసినా ఇప్పుడు స్పీడు తగ్గించాల్సి వస్తోందట. ఇందుకు ప్రధాన కారణం సొంత పార్టీలోనే కొందరు ఆయన హడావుడికి అడ్డంకులు సృష్టిస్తున్నారట.పుంగనూరు టీడీపీ ఇంచార్జ్‌గా భారీ కాన్వాయ్‌తో..చల్లా బాబు చేస్తున్న హడావుడిని కొందరు సొంత పార్టీ నేతలే డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారట. టీడీపీలోనే ఒక వర్గం ఆయన్ను టార్గెట్ చేసి..హైకమాండ్ దగ్గర ఆయన పరపతిని తగ్గించే ప్రయత్నం చేస్తోందట. ఇది చల్లా బాబుకు ఇబ్బందిగా మారిందంటున్నారు. ఆయన అనుచరుల హడావుడిపైనా అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో చల్లా బాబు పవర్‌కు బ్రేకులు వేసినట్లైందట. దీంతో చల్లాబాబు కూడా దూకుడును తగ్గించారట. జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ పుంగనూరులో మరింత బలపడాలనుకుంటున్న చల్లాబాబుకు సొంత పార్టీ నేతల పెడుతున్న ఇబ్బందులు హెడెక్‌గా మారాయట.నామినేటెడ్ పదవుల విషయంలో కూడా ఆయన వర్గానికి ఇంపార్టెన్స్ దక్కకపోవడంతో చల్లాబాబు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. టీడీపీ అధికారంలోకి వస్తే తమ నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని భావించిన చల్లా అనుచరులు, టీడీపీ క్యాడర్ కూడా నిరాశ చెందుతుందట. పుంగునూరులో చల్లా బాబును వ్యతిరేకిస్తున్న ఒక వర్గం..హైకమాండ్‌కు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తుందట. పుంగనూరులో చల్లాబాబు దూకుడుతో పార్టీ బలపడిందన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉన్నా..ఆయనకు దక్కని ప్రాధాన్యత గురించే ఇప్పుడు ఎక్కువుగా చర్చ జరుగుతోందట. దీంతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నుంచి, అధికారంలోకి వచ్చాక సొంత పార్టీలోని ఒక వర్గానికి టార్గెట్‌గా మారి చల్లా బాబు పొలిటికల్ ట్రబుల్స్ ఫేస్ చేస్తున్నారట.

# ఒత్తిడి మీ శరీరాన్ని ఎలా నాశనం చేస్తుందో తెలుసా



ఒత్తిడి ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. ఆర్థిక సమస్యలు, ఆఫీసు పనులు, కుటుంబ బాధ్యతలు వంటి ఎన్నో కారణాలు మనల్ని రోజూ ఒత్తిడికి గురిచేస్తుంటాయి. కానీ చాలా మంది దీనిని తేలికగా తీసుకుంటారు. ఇదంతా మామూలేనని అనుకుంటారు. అయితే, నిజానికి ఒత్తిడి మన శరీరంపై చాలా తీవ్ర ప్రభావం చూపుతుంది. నిరంతరం ఒత్తిడిలో ఉంటే మన శరీరంలో కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్లు ఎక్కువగా విడుదలవుతాయి. ఇవి అవసరానికి మించి ఉంటే శరీరానికి విషంలా పని చేస్తాయి. గుండె, మెదడు, జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతాయి. ఒత్తిడి మానసిక సమస్యలకే కాదు, శారీరక మార్పులకు కూడా కారణమవుతుంది. అతిగా ఆలోచించడం వల్ల జుట్టు రాలడం నుంచి గుండె జబ్బుల వరకు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.ఒత్తిడి వల్ల శరీరంలో జరిగే మార్పులు ఇవే:హార్మోన్ల అసమతుల్యత: ఒత్తిడి పెరిగినప్పుడు కార్టిసాల్, అడ్రినలిన్ హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. దీని వల్ల రక్తపోటు పెరుగుతుంది, గుండెపై అదనపు ఒత్తిడి పడుతుంది.జీర్ణ సమస్యలు: ఒత్తిడితో అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ మందగిస్తుంది. కొంతమందికి ఆకలి తగ్గిపోతే, మరికొందరు అతిగా తినడం వల్ల బరువు పెరుగుతారు.రోగనిరోధక శక్తి తగ్గుతుంది: ఎప్పుడూ ఒత్తిడిలో ఉంటే శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. దీంతో జలుబు, జ్వరం, ఇన్ఫెక్షన్లు తరచుగా వస్తాయి.మెదడుపై ప్రభావం: జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత లేకపోవడం, చిన్న నిర్ణయాలు కూడా తీసుకోలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి.ఇలా ఒత్తిడి తగ్గించుకోండి:ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల వ్యాయామం లేదా యోగా చేయాలిరోజూ 7?8 గంటలు నిద్రపోవాలిసానుకూలంగా ఆలోచించాలిఅవసరమైతే డాక్టర్ లేదా కౌన్సిలర్ సలహా తీసుకోవడం మంచిది.

# రోజూ పాలు తాగుతున్నారా.. ఇది తప్పక తెలుసుకోవాల్సిందే..



పాలు ఆరోగ్యానికి మంచివేనని అందరికీ తెలుసు. పాలు తాగితే శరీరానికి బలం వస్తుందని, ఎముకలు బలపడతాయని అంటారు. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. కాబట్టి రోజువారీ ఆహారంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంటుంది. అయితే, పాలు అందరికీ ఒకే విధంగా ఉపయోగపడవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఆరోగ్య నిపుణుల ప్రకారం.. పాలు అందరికీ మంచివి కావు. కొంత మందికి పాలు తాగిన తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్ సమస్యలు, విరేచనాలు వంటి వచ్చే అవకాశం ఉంది. కొందరికి చర్మ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. దీనికి ప్రధాన కారణం పాలల్లో ఉండే లాక్టోస్‌ని జీర్ణం చేసే సామర్థ్యం లేకపోవడమే. ఈ సమస్య ఉన్నవారిలో పాలు జీర్ణం కావడం కష్టంగా మారి.. జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు.అలాగే కొంతమందికి పాలంటే అలెర్జీ ఉండవచ్చు. పాలు తాగడం వల్ల కఫం పెరగడం, జలుబు లేదా శ్వాసకోశ సమస్యలు ఎక్కువ కావచ్చు. ఇప్పటికే జీర్ణ సమస్యలు ఉన్నవారికి పాలు మరింత ఇబ్బందులు కలిగిస్తాయి. మరికొందరికి పాలు తాగడం వల్ల మొటిమలు, చర్మ సమస్యలు కూడా పెరుగుతాయి.ఈ సమస్యలను నివారించాలంటే.. పాలకు బదులు పెరుగు, మజ్జిగ వంటివి తీసుకోవచ్చు. ఇవి సులభంగా జీర్ణమవుతాయి. ఉదర సంబంధిత, చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటే తప్పకుండా వైద్యుడిని, పోషకాహార నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# ఈ పండ్లు తింటే చాలు.. గుండె సమస్యలకు చెక్ పెట్టొచ్చు..




ఇటీవల దేశంలో గుండెపోటు మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిసారి డాక్టర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, కొన్ని రకాల పండ్లు తింటే రక్తనాళాల పనితీరు మెరుగుపరిచి గుండెపోటు ప్రమాదాలను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మనం తీసుకునే ఆహారం ఎంతో ముఖ్యం. కొన్ని రకాల పండ్లు తింటే గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

పండ్లు తింటే రక్తపోటును తగ్గించడం, చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడం సహా రక్త నాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. పండ్లతో పాటు ఆకు కూరలు, గింజలు, తృణధాన్యాలు వంటివి ఆహారంలో చేర్చుకుంటే గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది.ఆపిల్: రోజుకు ఒక్క ఆపిల్ తింటే చాలు డాక్టర్ అవసరం ఉండదు అని అంటారు. గుండె విషయంలో అది అక్షర సత్యం. ఆపిల్‌లో పెక్టిన్ అనే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇందులోని పాలీఫెనాల్స్ రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి.దానిమ్మ: ఇందులో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ రక్తనాళాల్లో కొవ్వు పలకలు పేరుకుపోకుండా చూస్తాయి. రక్త ప్రసరణను మెరుగుపరిచి, ధమనులు గట్టిపడకుండా కాపాడుతాయి.స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ: ఈ పండ్లలో ఆంథోసైనినస్ ఉంటాయి.. ఇవి రక్తనాళాల వాపు ను తగ్గించి, గుండె ప్రమాదాలు రాకుండా నివారిస్తాయి.చెర్రీస్: పుల్లని చెర్రీ, తియ్యని చెర్రీ పండ్లు ఎవైనా తినడానికి చాలా డెలీషియస్ గా ఉంటాయి. ఇందులో రిచ్ అంతోసియానైన్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్స్ గా పనిచేస్తాయి. అందువల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి.టమాట: ఇందులో ఎక్కువా లైకోపీన్ ఉంటుంది. వారంలో ఐదుసార్ల కంటే ఎక్కువసార్లు తిన్నవారికి గుండె సమస్యలు 26 శాతం తగ్గిందని ఇటీవల జరిగిన అధ్యయనాలు చెబుతున్నాయి. టమాటలో విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి.

# విటమిన్ సప్లిమెంట్స్ ఎప్పుడు పడితే అప్పుడు తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి..

: నేటి కాలంలో విటమిన్ సప్లిమెంట్స్ తీసుకోవడం చాలా సాధారణంగా మారింది. అలసట తగ్గించుకోవడం, బలహీనత పోగొట్టుకోవడం, రోగనిరోధక శక్తి పెంచుకోవడం కోసం చాలా మంది వీటిని వాడుతున్నారు. అయితే, సరైన అవగాహన లేకుండా, ఎప్పుడంటే అప్పుడు సప్లిమెంట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ప్రతి విటమిన్‌కు ప్రత్యేక లక్షణం ఉంటుంది. అవి తీసుకుని.. సమయం, మోతాదు, విధానం సరైనట్లుగా ఉంటేనే శరీరానికి పూర్తి ప్రయోజనం అందుతుంది. కాబట్టి సప్లిమెంట్లను వాడే ముందు వాటి గురించి సరైన సమాచారం తెలుసుకోవడం చాలా అవసరం.విటమిన్ సప్లిమెంట్స్ ఎప్పుడు పడితే అప్పుడు తీసుకుంటే శరీరం వాటిని సరిగ్గా గ్రహించదు. దీంతో అవి ఆశించిన ఫలితాన్ని ఇవ్వవు.



ఖాళీ కడుపుతో కొన్ని సప్లిమెంట్లు తీసుకుంటే గ్యాస్, అసిడిటీ, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు రావచ్చు. మరికొన్ని విటమిన్లు ఆహారం తినకుండా తీసుకుంటే ప్రభావం చూపవు. ఎక్కువ మోతాదులో లేదా ఎప్పుడంటే అప్పుడు తీసుకుంటే శరీరంలో విటమిన్లు పేరుకుపోయి తలనొప్పి, వాంతులు, అలసట, నిద్రలేమి వంటి ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. కొన్ని సప్లిమెంట్స్ ఇతర మందులతో కలిసి తీసుకుంటే వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు. దీర్ఘకాలంగా ఇలా వాడితే కాలేయం, మూత్రపిండాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే వైద్యుల సలహా లేకుండా విటమిన్ సప్లిమెంట్స్ వాడటం మంచిది కాదు.సరైన సమయం ఏది?విటమిన్లు తీసుకునే సమయం వాటి రకాన్ని బట్టి మారుతుంది.కొన్ని విటమిన్లు ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచిది.మరికొన్ని భోజనం తర్వాత తీసుకోవాలి.కొవ్వులో కరిగే విటమిన్లు (ం, అ, ఇ, ఐ లాంటి వాటిని) భోజనంతో పాటు తీసుకుంటే శరీరం బాగా గ్రహిస్తుంది.సప్లిమెంట్లను ఎప్పుడూ నీటితో తీసుకోవాలి. సూచించిన మోతాదుకు మించకూడదు. ఇప్పటికే ఇతర మందులు వాడుతున్నవారు తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించిన తర్వాతే సప్లిమెంట్లు తీసుకోవాలి.జాగ్రత్తలు డాక్టర్ సలహా లేకుండా సప్లిమెంట్లు తీసుకోవద్దు.సూచించిన మోతాదుకంటే ఎక్కువ తీసుకోకండి.ప్రతిరోజూ ఒకే సమయానికి తీసుకునే అలవాటు పెట్టుకోండి.పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్త వహించండి. ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# ఈ 5 ఆకు కూరల ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు



ఆకుకూరలు ఆరోగ్యానికి వరం. వీటిలో ఉండే ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని బలోపేతం చేస్తాయి. మధుమేహం నుంచి జీర్ణ సమస్యల వరకు, రక్తహీనత నుంచి బలహీనమైన ఎముకల వరకు అనేక సమస్యలను ఆకుకూరలు సహజంగా తగ్గిస్తాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం, ఈ 5 ఆకు కూరలను క్రమం తప్పకుండా తినడం వల్ల రోజువారీ ఆరోగ్య సమస్యలు తగ్గడమే కాకుండా, మందులపై ఆధారపడే అవసరం కూడా తగ్గుతుంది. ఇప్పుడు ఆ 5 ముఖ్యమైన ఆకుకూరల ప్రయోజనాలు తెలుసుకుందాం..మెంతి ఆకులు నేటి రోజుల్లో డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారింది. మెంతి ఆకుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నియంత్రిస్తుంది. మెంతిని క్రమం తప్పకుండా తింటే ఇన్సులిన్ పనితీరు మెరుగుపడుతుంది. అంతేకాదు, మెంతి ఆకులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను తగ్గిస్తాయి. వీటిలో సహజ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎక్కువసమయం ఆకలి వేయకుండా ఉంటుంది. ఆకలిని నియంత్రించడంతో బరువు పెరగకుండా కూడా సహాయపడతాయి.తోటకూర తోటకూరలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఐరన్, కాల్షియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడేవారికి ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. హిమోగ్లోబిన్ స్థాయిలు పెరగడానికి, రోగనిరోధక శక్తి బలోపేతం కావడానికి ఇవి సహాయపడతాయి.పాలకూర..పాలకూరలో కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ ం, అ, ఐ, ఇనుము వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి, పగుళ్లు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా ఉండేందుకు పాలకూర సహాయపడుతుంది. అయితే పాలకూరలో ఆక్సాలిక్ ఆమ్లం కూడా ఉంటుంది కాబట్టి, అధికంగా తినే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.పుదీనా..పుదీనా ఆకులు ఉదర సమస్యలకు చాలా మంచి ఔషధం. గ్యాస్, ఉబ్బరం, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తాయి. పుదీనాలోని మెంథాల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, పుదీనా టీగా తాగినా, ఆహారంలో తీసుకున్నా మంచి ఫలితం ఉంటుంది. అయితే యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఉన్నవారు మాత్రం వైద్యుల సలహా మేరకు తీసుకోవడం ఉత్తమం. కరివేపాకు కరివేపాకు జుట్టు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. చుండ్రు సమస్యను తగ్గిస్తాయి. కరివేపాకు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టును బలంగా, నల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.మెంతి, తోటకూర,



పాలకూర, పుదీనా, కరివేపాకు .. ఈ ఐదు ఆకుకూరలను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే డయాబెటిస్, జీర్ణ సమస్యలు, బలహీనమైన ఎముకలు, జుట్టు సమస్యలు వంటి అనేక సమస్యలు సహజంగానే తగ్గుతాయి. మందులపై ఆధారపడకుండా ఆరోగ్యంగా ఉండేందుకు ఆకుకూరలు ఉత్తమ మార్గం.





# స్పోర్ట్స్ న్యూస్

## నువ్వు రోహిత్‌ను అనేంత మొగోడివా.. టీమిండియా కోచ్‌పై మాజీ క్రికెటర్ ఫైర్!

టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటేపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారి ఆగ్రహం వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ సాధించిన ఘనతల్లో ర్యాన్ టెన్ డస్కాటే కనీసం 5 శాతం కూడా అందుకోలేదని మండిపడ్డాడు. అలాంటి వ్యక్తి రోహిత్ శర్మను కించపర్చేలా మాట్లాడటం సరికాదన్నాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ శర్మ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. రోహిత్ పేలవ ఫామ్ గురించి మీడియా ప్రతినిధులు ర్యాన్ టెన్ డస్కాటేను ప్రశ్నించగా.. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉండటంతో పాటు స్లో పిచ్‌లు కావడంతో ఇబ్బంది పడుతున్నాడని బదులిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై రోహిత్ శర్మ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్లో వికెట్‌పై రోహిత్ ఆడలేడా? అని ప్రశ్నిస్తున్నారు.ర్యాన్ టెన్ వ్యాఖ్యలతో ఆగ్రహానికి



గురైన మనోజ్ తివారి.. ఆటగాళ్లు తక్కువ చేసేలా మాట్లాడకూడదని హితవు పలికాడు. 'ర్యాన్ టెన్ డస్కాటేపై ఉన్న గౌరవంతో ఆయనకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. కేకేఆర్ జట్టులో నాలుగేళ్ల పాటు నాకు ఆయన కోచ్‌గా వ్యవహరించాడు. ఆయన చాలా మంచి వ్యక్తి. ఈ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. కానీ ఆయన రోహిత్ గురించి మాట్లాడేముందు పునరాలోచన చేసుకోవాల్సింది. ఆయన నెదర్లాండ్స్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడారు. ఆయన అంతర్జాతీయ కెరీర్ గణంకాలు చూస్తే....రోహిత్ శర్మ ఒక బ్యాటర్‌గా, కెప్టెన్‌గా సాధించిన దాంట్లో 5 శాతం కూడా ఉండవు.రోహిత్ శర్మ టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు. అలాంటి ఆటగాడి పట్ల టీమిండి మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఉన్న వ్యక్తి తక్కువగా మాట్లాడటం సరికాదు. ఆయనేం ఇంట్లో ఉండి ఈ వ్యాఖ్యలు చేయడం లేదు. జట్టులో భాగంగా ఉన్న తమ ఆటగాడి పట్ల ఇలా మాట్లాడటం సరికాదు. ఆటగాడి మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఆయన అలా ఎందుకు మాట్లాడారో తెలియదు. కానీ ఈ వ్యాఖ్యలపై పునరాలోచన చేయాలి. ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకూడదని నా అభిప్రాయం.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.త రెండు మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ 26, 24 పరుగులే చేశాడు. ఈ సిరీస్‌లో పెద్దగా రాణించకపోయినా అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ చేసిన రోహిత్... సౌతాఫ్రికాపై 2 హాఫ్ సెచరీలు నమోదు చేశాడు. ఆదివారం జరిగే మూడో వన్డేలో రోహిత్ భారీ ఇన్నింగ్స్‌తో విమర్శకులకు సమాధానం చెప్పాలని అతని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## కోహ్లీ, రోహిత్ కాదు.. అతనే నా ఫేవరేట్ క్రికెటర్: వైభవ్ సూర్యవంశీ

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. టీమిండియా క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల పేర్లు కాకుండా ఇతర పేర్లు చెప్పడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా ఒకరి పేరు కాకుండా ఈ 14 ఏళ్ల కుర్రాడు ఇద్దరు ఆటగాళ్లు తన ఆల్‌టైమ్ ఫేవరేట్ అని పేర్కొన్నాడు. ఇందులో ఒకరు భారత ఆటగాడు ఉండగా.. మరొకరు విదేశీ ప్లేయర్ ఉన్నాడు.ఐసీసీ అండర్ 19 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ ఈ విషయాన్ని వెల్లడించాడు. టోర్నీ నిబంధనల ప్రకారం ప్రతీ ప్లేయర్ తమను తాము పరిచయం చేసుకోవాల్సి ఉంటుంది. తమ బ్యాటింగ్, బౌలింగ్ శైలితో పాటు ఫేవరేట్ క్రికెటర్ల పేరు చెప్పాలి. అంతేకాకుండా బ్యాటర్లు అయితే తమ ఫేవరేట్ షాట్, బౌలర్లు అయితే తమ ఫేవరేట్ బాల్ ఏంటో తెలియజేయాలి. ఇందుకు సంబంధించిన వీడియోలను ప్రతీ మ్యాచ్‌లో ప్లే చేస్తుంటారు. బ్యాటింగ్‌కు వచ్చిన తర్వాత బ్యాటర్ల వీడియోలు.. బౌలింగ్ చేస్తున్న బౌలర్ల వీడియోలను చూపిస్తారు.ఈ క్రమంలోనే వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ ప్లేయర్ల పేర్లు వెల్లడించాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా తమ ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు అని చెప్పుకొచ్చాడు. తనకు పుల్ షాట్ అంటే చాలా ఇష్టమని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా



మారింది.జనవరి 15(గురువారం)న ప్రారంభమైన అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్.. తమ తొలి మ్యాచ్‌ను అమెరికాతో ఆడింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(2) విఫలమైనా.. భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ద్వారా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. అండర్ 19 ప్రపంచకప్ ఆడిన అతి పిన్న భారత ప్లేయర్‌గా నిలిచాడు.14 ఏళ్ల 294 రోజుల వయసులో వైభవ్ సూర్యవంశీ అండర్ 19 ప్రపంచకప్ బరిలోకి దిగాడు. ఈ క్రమంలో కుమార్ కుశాగ్ర రికార్డ్‌ను అధిగమించాడు. అతను 15 ఏళ్ల 88 రోజుల వయసులో అండర్ 19 ప్రపంచకప్ ఆడాడు. 2020లో జరిగిన టోర్నీలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. తాజాగా ఈ రికార్డ్‌ను వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేశాడు.

## ఆ ఆంధ్రోడు ఆల్‌రౌండర్ కాదు:మహమ్మద్ కైఫ్

టీమిండియా మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ మరోసారి విమర్శలు గుప్పించాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఏ ప్రాతిపదికన భారత జట్టును ఎంపిక చేశారో తనకు అర్థం కావడం లేదన్నాడు. జట్టులో ఆంధ్ర ప్లేయర్ అయిన నితీష్ కుమార్ రెడ్డి పాత్ర ఏంటని ప్రశ్నించాడు. అతను అసలు ఆల్‌రౌండరే కాదని స్పష్టం చేశాడు. నితీష్ కుమార్ రెడ్డిని పార్ట్‌టైమ్ బౌలర్ అనాలని సూచించాడు.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ ఒక మ్యాచ్ గెలిచి, మరో మ్యాచ్ ఓడిన సంగతి తెలిసిందే. దాంతో ఆదివారం జరిగే మూడో వన్డే సిరీస్ డిసైడర్‌గా మారింది. భారత బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా.. బౌలింగ్ బలహీనంగా కనిపిస్తోంది. మూడో వన్డే నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్ భారత జట్టు ఎంపిక తీరును తప్పుబట్టాడు.'న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టు నాకు అస్సలు అర్థం కావడం లేదు. పిచ్ స్లోగా ఉన్న రాజ్‌కోట్‌లో నలుగురు పేసర్లతో బరిలోకి దిగారు. కానీ న్యూజిలాండ్ మాత్రం ముగ్గురు స్పిన్నర్లతోనే ఆడింది. న్యూజిలాండ్ ఇక్కడి పరిస్థితులను బాగా అర్థం చేసుకుంది. స్పిన్ వారికి బలం కాకపోయినప్పటికీ, వారు పిచ్‌ను బాగా అంచనా వేశారు. అసలు భారత తుది జట్టు ఎంపిక నాకు అర్థం కాలేదు.అలాగే జట్టులో నితీష్ కుమార్ రెడ్డి పాత్ర ఏంటో కూడా అర్థం కావడం లేదు. హెడ్ కోచ్, మేనేజ్‌మెంట్ అతని పాత్ర ఏంటో తెలియజేయాలి. నితీష్ కుమార్ రెడ్డి ఆల్‌రౌండర్ కాదు. అతను కేవలం బ్యాటర్ మాత్రమే. ఈ విషయాన్ని భారత జట్టు ఎంత త్వరగా అర్థం చేసుకుంటే వారికి అంత ప్రయోజనం ఉంటుంది. నితీష్‌ను ఆడిస్తున్నప్పుడల్లా కెప్టెన్ ఇబ్బంది పడుతున్నాడు. అతను ఆల్‌రౌండర్ అని చెప్పడం సరికాదు. అతను జట్టులో ఉంటాడు కానీ బౌలింగ్ చేయడు. అతను భారత్‌కు ఆరో బౌలింగ్ ఆప్షన్ కాదు. నిజానికి అతను పార్ట్‌టైమ్ బౌలర్ మాత్రమే. ఏదో వేయాలి కాబట్టి బౌలింగ్ చేస్తాడు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.వికెట్ టేకర్ అయిన అర్ష్‌దీప్ సింగ్‌ను తొలి రెండు వన్డేల్లో ఎందుకు ఆడించలేదని కైఫ్ ప్రశ్నించాడు. 'వికెట్ టేకర్ అయిన అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని ప్రసిధ్ కృష్ణను ఆడిస్తున్నారు. ఒకటి, రెండు మ్యాచ్‌ల్లో తప్పా అతను పెద్దగా రాణించిందేం లేదు. ఒకటి, రెండు వికెట్లు తీసినా.. ధారళంగా పరుగులిస్తాడు.280 రన్స్ తక్కువ కాబట్టే టీమిండియా రెండో వన్డేలో విజయం సాధించలేకపోయిందని ఎవరైనా అంటే.. నేను భారత్ వరల్డ్ కప్ గెలవలేదని చెబుతాను. 270-280 పరుగులు చేసి కూడా మ్యాచ్‌లు ఎలా గెలవాలో టీమిండియా నేర్చుకోవాలి. డ్యూతో సంబంధం లేకుండా గెలవడం అలవాటు చేసుకోవాలి. డ్యూ పరిస్థితుల్లో కూడా బౌలింగ్ చేయడం నేర్చుకోవాలి.'అని కైఫ్ సూచించాడు.



## టాస్ వేళ షేక్‌హ్యాండ్‌కు నిరాకరించిన భారత కెప్టెన్.. కారణమిదే..!

భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య ఇటీవల పెరిగిన దూరం మైదానంలోనూ ప్రస్ఫుటంగా కనిపించింది. ఇండియాలో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడబోమని బెట్టు చేస్తున్న బంగ్లా బోర్డుతో అంటీముట్టనట్టుగానే బీసీసీఐ వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో టీమిండియా అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రే బంగ్లాదేశ్ కెప్టెన్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు.అండర్ -19 వరల్డ్‌కప్‌ను భారీ విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లో




బంగ్లాదేశ్‌ను ఢీకొడుతోంది. జింబాబ్వేలోని బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఇరుజట్లు తలపడుతున్నాయి. బంగ్లా రెగ్యులర్ కెప్టెన్ ఎండీ అజీజుల్ హాకీం తమిమ్ అనారోగ్యంతో దూరమవ్వగా.. వైస్ కెప్టెన్ జవాద్ అబ్రార్ టాస్‌కు వచ్చాడు.అయితే.. టాస్ అనంతరం ఇరు జట్ల సారథులు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోవడం ఆనవాయితీ. కానీ, బంగ్లా కెప్టెన్‌తో కరచాలనం చేసేందుకు ఆయుష్ మాత్రే నిరాకరించాడు. ఇండియన్ కెప్టెన్ ఇలా ఎందుకు చేశాడు? అనే విషయంపై టీమ్ మేనేజ్‌మెంట్ స్పందించలేదు. భారత్, బంగ్లాదేశ్ మధ్య ద్వైపాక్షిక, క్రికెట్ సంబంధాలు దెబ్బతిన్నందునే మాత్రే టాస్ సమయంలో ప్రత్యర్థి కెప్టెన్‌కు షేక్ హ్యాండ్ ఇవ్వకూడదని నిర్ణయించుకున్నాడు.ఐసీసీ ఈవెంట్లలో భారత కెప్టెన్ ప్రత్యర్థి సారథికి షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడమనేది ఇటీవల కాలంలో ఇది రెండోసారి. నిరుడు టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్(ంబతిజీ అబీజూ 2025)లో సూర్యకుమార్ యాదవ్ పాక్ కెప్టెన్ సల్మాన్ అఘాకు టాస్ సమయంలో షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. లీగ్ దశలో, సూపర్ 4, ఫైనల్లోనూ పాక్ ఆటగాళ్లతో భారత క్రికెటర్లు కరచాలనం చేయలేదు. పహల్గాం ఉగ్రదాడిలో పాక్ హస్తం ఉన్నందున ఆ దేశ కెప్టెన్, ఆటగాళ్లతో టీమిండియా ప్లేయర్లు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు.

## ఇండోర్‌లో 3వ వన్డే.. 3 లక్షల ఖరీదైన వాటర్ ప్యూరిఫయర్‌తో గిల్







ఇండోర్: న్యూజిలాండ్, ఇండియా మధ్య ఆదివారం ఇండోర్‌లో మూడవ వన్డే జరగనున్నది. అయితే ఆ మ్యాచ్‌లో ఆడేందుకు ఇండోర్ వెళ్లిన కెప్టెన్ శుభమన్ గిల్( తన వెంట ఓ వాటర్ ప్యూరిఫయర్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. సుమారు మూడు లక్షలు ఖరీదు చేసే నీటి శుద్ధి మెషీన్‌ను గిల్ తన వెంబట తీసుకెళ్లినట్లు ఓ మీడియా కథనం ద్వారా తెలుస్తోంది. ఆ వాటర్ ప్యూరిఫయర్ ప్రత్యేకమైందని, ఆర్వో నీటినైనా లేక బాటిల్ వాటర్‌నైనా ఆ డివైస్ రీ-ప్యూరిఫై చేస్తుందని చెబుతున్నారు. లపర్సనల్ హోటల్ రూమ్‌లో ఆ ప్యూరిఫయర్‌ను గిల్ ఇన్‌స్టాల్ చేసినట్లు సమాచారం. అయితే ఈ విషయం కామెంట్ చేసేందుకు టీం మేనేజర్ నిరాకరించారు. ఇటీవల ఇండోర్‌లో నీటి కాలుష్యం వల్ల ఓ కాలనీలో అనేక మంది మరణించిన విషయం తెలిసిందే. నెంబర్ వన్ క్లీన్ సిటీగా అనేక సార్లు అవార్డు గెలుచుకున్న ఇండోర్‌లో నీటి కాలుష్యం సమస్య తీవ్రమైంది. బహుశా ఆ సంక్షోభం వల్లే గిల్ వ్యక్తిగతం నీటి ప్యూరిఫయర్‌ను తీసుకొచ్చి ఉంటాడని భావిస్తున్నారు.

## మహాకాలేశ్వరుడిని దర్శించుకున్న కోహ్లీ, కుల్దీప్.. భస్మ హారతి సేవలో టీమిండియా క్రికెటర్లు

ఉజ్జెయిని: టీమిండియా క్రికెటర్లు కొందరు ఇవాళ ఉజ్జయిని మహాకాలేశ్వరుడి సేవలో పాల్గొన్నారు. బోలేనాథుడికి నిర్వహించే భస్మ హారతిలో పాల్గొన్నారు. మేటి బ్యాటర్ విరాట్ కోహ్లీ, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు మరికొంత మంది క్రికెటర్లు మహాశివుడి దర్శనం చేసుకున్నారు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కూడా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ఆడుతున్న కోహ్లీ.. ఇండోర్‌లో ఆదివారం జరగనున్న మూడవ వన్డే కోసం రెడీ అయ్యాడు. అయితే ఇవాళ ఉదయం 4 గంటలకు కొందరు క్రికెటర్లు మహాకాలేశ్వరుడి సన్నిధానికి విచ్చేశారు. నంది హాల్‌లో కూర్చున్న క్రికెటర్లకు పూజారులు తిలకం దిద్దారు. సుమారు రెండు గంటలకు పైగా కోహ్లీ, కుల్దీప్ భస్మ హారతిలో పాల్గొన్నారు. ఆ క్రికెటర్లకు నుదుటిపై పూజారుల గంధం పూశారు.టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కూడా




మహాకాలేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారు. జై శ్రీ మహాకాల్ అంటూ విరాట్ కోహ్లీ అన్నారు. మహాకాల్ ఆలయానికి రావడం సంతోషాన్ని ఇచ్చినట్లు కుల్దీప్ చెప్పాడు. టీ20 వరల్డ్‌కప్‌లో రాణించే విధంగా ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపాడు.

## 45 ఏళ్ల వయసులో చరిత్ర సృష్టించనున్న వీనస విలియమ్స్


మెల్‌బోర్న్: టెన్నిస్ దిగ్గజం సెరీనా అక్కడ.. స్టార్ ప్లేయర్ వీనస్ విలియమ్స్‌చరిత్ర సృష్టించనున్నది. 45 ఏళ్ల వయసులో ఆమె ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడనున్నది. ఈ విషయాన్ని ఇవాళ కన్ఫర్మ్ చేశారు. ఆ వయసులో గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ ఆడుతున్న తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందనున్నది. ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ డ్రాలో 45 ఏళ్ల వయసున్న ప్లేయర్లు ఎవరూ ఇప్పటి వరకు ఆడలేదు.అయిదేళ్ల విరామం తర్వాత మళ్లీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడే ఛాన్సు వీనస్‌కు దక్కింది. వైల్డ్ కార్డు ఎంట్రీ కింద ఆమెకు ఆ అవకాశం కల్పించారు. 1998లో 17 ఏళ్ల వయసులో తొలిసారి ఆస్ట్రేలియన్



ఓపెన్ ఆడింది వీనస్. నాలుగోసారి ఆడినప్పుడు ఆమె క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. గత ఏడాది యూఎస్ ఓపెన్‌లో వీనస్ తన కంబ్యాక్ గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ ఆడింది.ఏడు గ్రాండ్ స్లామ్ టోర్నీలు గెలిచిన వీనస్.. ప్రస్తుతం 576 ర్యాంక్‌లో ఉన్నది. ఈ ఏడాది జరిగిన న్యూజిలాండ్, హోబర్ట్ వార్మప్ టోర్నీల్లో ఆమె ఓటమి పాలైంది.




# పూరీసేతుపతి ఫస్ట్ లుక్, టైటిల్ రివీల్..




ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి, టాలీవుడ్ లో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబినేషన్లో పూరీ సేతుపతి అనే వర్కింగ్ టైటిల్ తో ఒక సినిమా రూపు దిద్దుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.ఇదిలా ఉండగా వీరిద్దరి కాంబినేషన్లో సినిమా రాబోతోంది అని ప్రకటించినప్పటి నుంచే అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా ఈ సినిమాకి ఎలాంటి టైటిల్ పెట్టనున్నారు.. ఇందులో విజయ్ సేతుపతి ఎలాంటి పాత్ర పోషించనున్నారు అనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు నెటిజన్స్. ఇకపోతే గత ఏడాది ఈ సినిమా నుండి పూరీ జగన్నాథ్ పుట్టినరోజు సందర్భంగా సినిమా టైటిల్ తో పాటు హీరో ఫస్ట్ లుక్ పోస్టర్ని కూడా విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటించారు. కానీ తమిళనాడులో ప్రముఖ స్టార్ హీరో విజయ్ దళపతి తన రాజకీయ టీవీకే పార్టీ ప్రచారంలో భాగంగా కరూర్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో సుమారుగా 41 మంది ప్రజలు ప్రాణాలు విడిచారు. దీంతో ఆ సమయంలో ఈ సినిమా నుంచి అప్డేట్స్ విడుదల చేయలేదు. ఇక ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఈరోజు భారీ సర్ప్రైజ్ ఇచ్చింది చిత్ర బృందం. తాజాగా విజయ్ సేతుపతి పుట్టినరోజు కావడంతో ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ తో పాటు హీరో ఫస్ట్ లుక్ పోస్టర్ని కూడా విడుదల చేశారు. ఈ చిత్రానికి పూరీ జగన్నాథ్ తన శైలికి తగ్గట్టుగా 'స్లమ్ డాగ్' అనే ఒక శక్తివంతమైన టైటిల్ని పెట్టారు. అలాగే "33 టెంపుల్ స్ట్రీట్" అనే ట్యాగ్ లైన్ ని కూడా పెట్టడం గమనార్హం. ముఖ్యంగా పూరీ జగన్నాథ్ తన సినిమాలకు తీసుకొచ్చే డైనమిక్ స్పర్శను తెలియజేస్తోంది. ఇక విజయ్ సేతుపతి లుక్ విషయానికి వస్తే.. బిచ్చగాడి దుస్తులు ధరించి, కళ్ళజోడు పట్టుకొని , రక్తం అంటుకున్న కత్తిని తన చేత్తో పట్టుకున్నాడు. పైగా అతని చుట్టూ భారీగా డబ్బు కూడా కనిపిస్తోంది. ఇకపోతే ఒక బిచ్చగాడు అనుకోకుండా కోటీశ్వరుడుగా మారే కథతో ఈ సినిమా ఉండవచ్చని పోస్టర్ చూస్తే తెలుస్తోంది. మొత్తానికి అయితే విజయ్ సేతుపతి లుక్ అలాగే పోస్టర్ కథపై, సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయని చెప్పవచ్చు. ముఖ్యంగా సహజంగా, క్రూరంగా, వాస్తవికంగా విజయ్ సేతుపతి కనిపించబోతున్నారని నెటిజన్స్ కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. విలన్ గా , క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, హీరోగా కూడా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్న విజయ్ సేతుపతి ఈ సినిమాలో తన స్వాగ్ ను బయటపెట్టినట్లు అనిపిస్తోంది. ఇక ఇందులో టబూ , సంయుక్త మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# అనిల్ మరో మల్టీస్టారర్ చేయాల్సిందేనా?



టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి.. ఇప్పుడు ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా ఆయన తెరకెక్కించిన మన శంకర వరప్రసాద్ గారు మూవీ సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో రిలీజైంది. మెగాస్టార్ చిరంజీవి లీడ్ రోల్ లో నటించగా, విక్టరీ వెంకటేష్ ముఖ్య పాత్రలో కనిపించిన ఆ సినిమా.. ఇప్పుడు మంచి రెస్పాన్స్ ను అందుకుంటోంది. రిలీజ్ కు ముందు ప్రమోషనల్ కంటెంట్ తో భారీ అంచనాలు క్రియేట్ చేసిన మన శంకర వరప్రసాద్ గారు మూవీ.. వాటిని అందుకుని ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్ ను ఫుల్ గా రప్పిస్తోంది. దీంతో మూవీ టీమ్ అంతా హ్యాపీ మోడ్ లో ఉంది. ముఖ్యంగా కెరీర్ లో ఇప్పటి వరకు వరుసగా తొమ్మిది హిట్లు అందుకున్న అనిల్ రావిపూడి.. ఇంకా ఆనందంగా ఉన్నారు. అదే సమయంలో ఆయన అప్ కమింగ్ మూవీ ఏంటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆయన ల్యాండ్ మార్క్ పదో మూవీ ఎవరితో తీస్తారోనని అంతా ఎగ్జైట్మెంట్ తో ఉన్నారు. అయితే ఇప్పటికే పలు మల్టీస్టారర్స్ తో సందడి చేసిన అనిల్ రావిపూడి .. ఇప్పుడు మరో మల్టీస్టారర్ చేయనున్నారట. అది అఫీషియల్ గా కాకపోయినా ఇన్ డైరెక్ట్ గా రివీల్ అయింది. రీసెంట్ గా చిరు, వెంకీ, అనిల్ రావిపూడి కలిసి మెగాస్టార్ ఇంట్లో స్పెషల్ పార్టీ చేసుకుని సరదాగా మాట్లాడుకున్నారు. ఆ సమయంలో మన శంకర వరప్రసాద్ లాస్ట్ సీన్ షూట్ లో జరిగిన సంఘటనను చిరు గుర్తు చేసుకున్నారు. మళ్లీ ఎప్పుడు కలుద్దామంటే, ఎప్పుడైనా రెడీ అని వెంకీ అన్నట్లు తెలిపారు చిరు. అప్పుడు మళ్లీ ఇద్దరి కాంబినేషన్ లో సినిమా చేయాలనుందని రావిపూడి అన్నట్లు చెప్పారు. ఇప్పుడు బెస్ట్ స్క్రిప్ట్ తో వస్తే.. వెంకీ లీడ్ రోల్ లో.. తాను క్యామియో రోల్ లో సినిమా చేస్తానని ఆఫర్ ఇచ్చారు చిరంజీవి. ఫుల్ స్క్రిప్ట్ లో ఇద్దరినీ బ్యాలెన్స్ చేసినా రెడీగా ఉన్నామని చెప్పారు. అక్కడే ఉన్న వెంకటేష్ కూడా ఓకే అన్నారు. దీంతో ఇప్పుడు ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. నెక్ట్స్ మూవీని అనిల్ రావిపూడి.. వెంకీ, చిరుతోనే చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో గత ఏడాది వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం మూవీ సీక్వెల్ నే చిరంజీవి, వెంకటేష్ తో అనిల్ రావిపూడి చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. వెంకీ లీడ్ రోల్ లో.. చిరు క్యామియో రోల్ లో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే ఫిక్స్ అయ్యి ఉంటుందని, అందుకే ఇంటర్వ్యూలో హింట్ ఇచ్చారని అంతా అంటున్నారు. మరి అది నిజమో కాదో తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

# ఎన్టీఆర్ – నీల్ మూవీ షూటింగ్ అప్డేట్..తదుపరి షెడ్యూల్ ఎక్కడంటే?



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా పేరు దక్కించుకున్న ఎన్టీఆర్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. చివరిగా 'దేవర' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమా మొదట మిక్స్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ.. నెమ్మదిగా 600 కోట్ల క్లబ్లో చేరి విజయం సాధించింది. ఇక ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ బాలీవుడ్ రంగ ప్రవేశం చేశారు. అక్కడ హృతిక్ రోషన్ హీరోగా , కియారా అద్వానీ హీరోయిన్ గా నటించిన వార్ 2 చిత్రంలో విలన్ గా బాలీవుడ్ కి పరిచయమయ్యారు. ఎన్నో అంచనాల మధ్య ఈ సినిమా చేశారు కానీ ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇకపోతే ప్రస్తుతం ఎన్టీఆర్ అభిమానుల దృష్టి మొత్తం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తున్న సినిమా పైనే అనే చెప్పాలి. డ్రాగన్ అనే వర్కింగ్ టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతోంది. గత ఏడాది మార్చిలోనే ఈ సినిమా షూటింగ్ మొదలయ్యింది. అయితే ఇప్పుడు ఈ సినిమాను త్వరగా పూర్తిచేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ కూడా ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ సినిమాకు సంబంధించిన తాజా షూటింగ్ అప్డేట్ ఇప్పుడు అభిమానులలో అంచనాలు పెంచేసింది. ఇకపోతే ప్రశాంత్ నీల్ , ఎన్టీఆర్ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా భారీ షెడ్యూలు గతవారం ముగిసింది. ఈ షూటింగ్ ఎక్కువగా రాత్రుల్లో జరిపారు. ఇక రేపటి నుంచి రామోజీ ఫిలిం సిటీ లో షూటింగ్ తిరిగి ప్రారంభం కాబోతోంది. అలాగే ఈనెల ఆఖరి వరకు అక్కడే షూటింగ్ నిర్వహించనున్నారు. ఇక ఫిబ్రవరిలో జరగబోయే షెడ్యూల్ కోసం చిత్ర బృందం మొత్తం జోర్డాన్ కి వెళ్ళనున్నట్లు తెలుస్తోంది. అక్కడే కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారట. గత రెండు నెలల్లో రెండుసార్లు రెక్కీ నిర్వహించిన తర్వాత ప్రశాంత్ నీల్, అతని బృందం లొకేషన్ లాక్ చేశారు. ముఖ్యంగా ఈ హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాలో రుక్మిణి వసంత్ హీరోయిన్గా నటిస్తోంది. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఆలస్యం కావడం వల్లే.. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ సినిమాను ఈ ఏడాది జూన్లో విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇకపోతే ఈ సినిమా కోసమే గతంలో చాలా బక్కచిక్కిపోయిన ఎన్టీఆర్ ఇప్పుడు మళ్ళీ కొంచెం బరువు పెరగాడని చెప్పవచ్చు.

# వెంకీ మామ సూపర్ హిట్..కింగ్ అట్టర్ ఫ్లాప్!

సంక్రాంతి సమరం అంటే టాలీవుడ్ సీనియర్ స్టార్ల దగ్గరి నుంచి క్రేజీ యంగ్ హీరోల వరకు పోటీపడేందుకు రెడీ అయిపోతుంటారు. ఆ సెంటిమెంట్తో ఈ సంక్రాంతికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, శర్వానంద్, నవీన్ పొలిశెట్టి పోటీకి దిగారు. మొత్తం నలుగురు పోటీపడితే ఇందులో ముగ్గురు మాత్రమే విజయం సాధించడం తెలిసిందే. ఇందులో మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' గురించి ఇప్పుడు అంతా ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. చిరు చాలా రోజుల తరువాత తన మార్కు టైమింగ్తో నటించడం.. సినిమాలోని ప్రతి సన్నివేశం కామెడీ పంచ్లతో నిండిపోవడం.. చిరు తనదైన టైమింగ్తో ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ప్రత్యేకత ఏర్పడింది. అంతే కాకుండా ఇందులో వెంకీ మామ కీలక గెస్ట్ రోల్లో కనిపించడం, చిరు, వెంకీల మధ్య వచ్చే సన్నివేశాలు కూడా చాలా ఫన్నీగా ఉండటంతో ఇద్దరి ఫ్యాన్స్ ఈ మూవీని తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకీ మామ గెస్ట్ రోల్ చేసిన మూవీస్పై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. వెంకీ గెస్ట్ రోల్, సపోర్టింగ్ రోల్స్లో నటించిన సినిమాలు చాలా వరకు సూపర్ హిట్ అయ్యాయి. కానీ కింగ్ నాగార్జున గెస్ట్, అండ్ సపోర్టింగ్ రోల్స్ చేసిన సినిమాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని అంటున్నారు. వెంకీ గెస్ట్ రోల్లో నటించిన ప్రేమమ్, ఓరి దేవుడా, ఇప్పుడు 'మన శంకరవరప్రసాద్గారు' సూపర్ హిట్లుగా నిలిచాయని, కింగ్ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆ స్థాయి సక్సెస్లని సొంతం చేసుకోలేకపోయాయని కామెంట్లు చేస్తున్నారు. నాగార్జున నందిగా నటించిన 'బ్రహ్మాస్త్ర' ఫ్లాప్ అయిందని చెబుతున్నారు.ఇక ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేర'లో నాగ్ దీపక్ తేజ్ అనే సీబీఐ ఆఫీసర్గా నటించిన విషయం తెలిసిందే. సినిమాకు భారీ అప్లాజ్ వచ్చినా మేకర్స్కి మాత్రం ఎలాంటి లాభాల్ని అందించలేకపోయింది. ఇక సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన 'కూలీ' మూవీలో సిమోన్ గ్జావియర్గా కరుడు గట్టిన విలన్గా నటించినా ఫలితం లేకుండా పోయిందని, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ ఫ్లాప్గా నిలిచి షాక్ ఇచ్చిందని వాపోతున్నారు. అదే సమయంలో వెంకీ మామ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లుగా నిలిచి భారీ వసూళ్లని రాబడుతున్నాయని, రీసెంట్గా వెంకటేష్ ఎక్స్టెండెడ్ కామియో చేసిన 'మన శంకరవరప్రసాద్ గారు' సూపర్ హిట్గా నిలిచి రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతోందని ప్రశంసలు కురిపిస్తున్నారు. కింగ్ ప్రయోగాల పేరుతో ఫ్లాప్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా ట్రెండ్ సెట్టర్ స్టోరీలకు ఓకే చెబితే మంచి సక్సెస్లు వరిస్తాయని, ఇకపై స్టార్ కాస్ట్, రెమ్యూనరేషన్లకు ఇంపార్టెన్స్ ఇవ్వకుండా మంచి కథలకు, పాత్రలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**